AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary








epaper.aakshitha.com
akshithanews | akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 25 | శుక్రవారం 25, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00


## తెలంగాణలోనే సొంతంగా
# సీడ్ గార్డెన్

### మలేషియా పర్యటనలో మంత్రి తుమ్మల

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

భవిష్యత్తులో తెలంగాణలోనే సొంతంగా సీడ్ గార్డెన్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మలేసియా పర్యటనలో ఉన్న మంత్రి.. రెండో రోజు పలు సంస్థలను సందర్శించారు. ప్రపంచంలో అతి పెద్ద వ్యాపార ఆధారిత క్రూడ్ ఫామాయిల్ ఉత్పత్తిదారుల్లో ఒకటైన ఎఫ్‌జీవీ కంపెనీ సీడ్‌ను సందర్శించారు. నర్సరీలను, అధునాతన సాంకేతిక పద్ధతులతో ఉన్న విత్తన కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆ కంపెనీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సొంతంగా సీడ్‌న్ ఏర్పాటుకు ఎఫ్‌జీవీ కంపెనీ సహకరించాలని కోరారు. అందుకు రాష్ట్ర భా గస్వామ్యంతో పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం ఎఫ్‌జీవీ కంపెనీ నైరీ కర్మాగారాన్ని సందర్శించి అక్కడ తయారు చేసే వివిధ ఉత్పత్తులను మంత్రి పరిశీలించారు. కంపెనీ తీసుకునే జాగ్రత్తలు, డిమాండ్ గురించి తుమ్మలతోపాటు అధ్యయన బృందానికి ఆ సంస్థ ప్రతినిధులు వివరించారు.



# ఉద్యోగుల సమస్యలు కొలిక్కి

## త్వరలోనే పరిష్కారం జేఏసీకి రేవంత్ భరోసా



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీవో) ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చర్చలు జరిగాయి. సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారు కేకే, జేఏసీ ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. జెఏసి ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జేఏసీ ప్రతినిధులు. ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. భేటీ అనంతరం జేఏసీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు తెలిపారు. 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అన్ని విషయాలను ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించుకుంటూ వస్తున్నాం. ఉద్యోగుల సమస్యలు కూడా నాకు తెలుసు. ఒకటి రెండు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని ప్రకటన చేస్తాం. బదిలీలు, ఉద్యోగుల సర్వీసు అంశాలను పరిష్కరిస్తాం. వాటితో పాటు మిగతా అన్ని సమస్యలపై చర్చిస్తాం. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరిస్తాం అని సీఎం హామీ ఇచ్చినట్లు జేఏసీ నేతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని వారు వెల్లడించారు.

## రాహుల్ ఆలోచనలకు
# భిన్నంగా రాష్ట్ర కాంగ్రెస్

- ఫిరాయింపులను ప్రోత్సహించడం ఆశ్చర్యం
- ఫిరాయించిన వారికే ప్రత్యేక గుర్తింపు
- పోచారం శ్రీనివాసరెడ్డికి సలహాదారు పదవా
- ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన

వార్త 2లో



కేసీఆర్‌లాగే కాంగ్రెస్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని అంటూ ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు భిన్నంగా పార్టీ నడుస్తోందని తెలిపారు. పార్టీ ఫిరాయించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందనే అభిప్రాయాన్ని కల్గించే విధంగా పార్టీ వ్యవహారం ఉన్నట్లు పేర్కొన్నారు.

## ప్రజలు, రైతుల కోసం
# జైలుకు వెళ్లడానికి సిద్ధమే

- ఒకటి రెండేండ్లు జైలులో ఉండడానికి వెనకాడం
- కాంగ్రెస్ చీటింగ్‌పై అందరూ కలిసి కేసులు పెట్టాలి
- రైతుబంధు, రుణమాఫీ చేయనందుకు నిలదీయాలి
- ఆదిలాబాద్ సభలో పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు



వార్త 2లో

ఈ రాష్ట్ర ప్రజలు, రైతుల సంక్షేమం కోసం జైలుకు పోవడానికి కూడా రెడీగా ఉన్నానని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైలుకు పోవడానికి రెడీ.. ప్రజలు, రైతుల కోసం ఒకట్రెండు ఏండ్లు జైల్లో ఉండేందుకు సిద్ధం. ఎవనీ అయ్యకు భయపడేది లేదు. తప్పకుండా కాంగ్రెస్‌ను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయి.

## సింగరేణి కార్మికులకు
# దీపావళి బోనస్

- రూ.358 కోట్ల విడుదలకు సింగరేణికి భట్టి ఆదేశం
- గతం కన్నా 50 కోట్లు అదనమని వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దీపావళి కానుకగా సింగరేణి కార్మికులకు బోనస్‌ను శుక్రవారమే చెల్లిస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ రూ.358 కోట్లను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌ను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం సమయానికి దీపావళి బోనస్‌ను కార్మికుల ఖాతా ల్లో జమ చేయాలన్నారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750లు అందుకోనున్నారు. సంస్థలో పని చేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు ఈ బోనస్ అందనుంది. బొగ్గు పరిశ్రమ కోసం జేబీసీసీఐ విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్ప త్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలిచ్చారు. ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ.796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిందని సింగరేణి సీఎండీ తెలిపారు.





# కాంగ్రెస్‌కు ఎటిఎంలా మూసీ సుందరీకరణ

మూసీ బాధితులకు
మద్దతుగా నేడు బిజెపి ధర్నా
కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

వార్త 2లో



# డిపిఆర్ లేకుండానే మూసీ పునరుద్ధరణ

ప్రభుత్వ తీరుపై
మండిపడ్డ ఈటెల

వార్త 2లో

# అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందేలా చూడాలి

ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



వార్త 2లో

## విద్యార్థులకు చిన్ననాటి నుంచే సంస్కృతి అలవర్చాలి

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు విద్యార్థి దశ నుంచే అలవాటు చేయాలని మాజీ ఉపరాష్టపతి వెంకయ్య నాయుడు తెలిపారు. కాకర్ల సుబ్బారావు శతజయంతి వేడుకల్లో భాగంగా మాదాపూర్ శిల్పకళా వేదికపై ఇంటర్నేషనల్ స్కూల్ షేక్‌పేట్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కిమ్స్ ఆసుపత్రి వ్యవస్థాపకులు భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ చిన్నారులు ఫోన్లలకు అలవాటు పడి మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని, వారిని వాటికి దురంగా ఉంచాలన్నారు. చిన్నారులకు ఏం నేర్పిస్తామో వాటినే అలవాటు చేసుకుంటారని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అకట్టుకున్నాయి. కాకర్ల సుబ్బారావు వైద్య రంగంలో చేసిన కృషిని వివరిస్తూ విద్యార్థులు నాటికను ప్రదర్శించారు.

# కాంగ్రెస్‌కు ఏటిఎంలా మూసీ సుందరీకరణ

## మూసీ బాధితులకు మద్దతుగా నేడు బిజెపి ధర్నా

## కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్ అని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మూసీని కాంగ్రెస్ నేతలు ఏటీఎంలా మార్చుకున్నారని విమర్శించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. కాంగ్రెస్ సర్కార్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దోపిడీ జరిగితే.. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో మూసీ పేరుతో దోచుకోవాలని చూస్తున్నారంటూ÷ర్ అయ్యారు. ఉద్యోగులకు సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నారు కానీ.. మూసీ కోసం రూ. 1.50 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తీసుకువస్తారని నిలదీశారు. మూసీ కోసం అంత అప్పు చేయడం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. మూసీ నది సుందరీకరణ కోసం లక్షన్నర కోట్లు అప్పు చేస్తే ఆ భారం ఎవరిపై పడుతుందని కాంగ్రెస్ సర్కార్‌ను బండి సంజయ్ నిలదీశారు. ఇప్పటికే రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందన్నారు. వడ్డీల రూపంలో రూ. 10 నెలల్లోనే రూ. 60 వేల కోట్లు కట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేతులెత్తేసిందని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని చెబుతూనే.. కాంగ్రెస్ దోపిడీకి, పేదల ఇళ్ల కూల్చివేతలకు తాము వ్యతిరేకం అని బండి సంజయ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ తీరుకు నిరసనగా శుక్రవారం నాడు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు కేంద్ర మంత్రి. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేయడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకత్వంలో శుక్రవారం నాడు మహాధర్నా చేపట్టనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడి నాయకత్వంలో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొననున్నట్లు సమాచారం. మూసీ సుందరీకరణ పేరుతో ప్రజల ఇళ్లను కూల్చొద్దని డిమాండ్ చేస్తోంది బీజేపీ. అదే సమయంలో మూసీ ప్రాజెక్టు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ దోపిడీకి పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు ఆ పార్టీ నేతలు.

# డిపిఆర్ లేకుండానే మూసీ పునరుద్ధరణ

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఈటెల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మూసీ పునరుజ్జీవానికి ఇళ్లు కూల్చడం దేనికని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. మూసీ విషయంలో ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తున్న తీరును భాజపా ఖండిస్తోందన్నారు. భాజపా ఎప్పుడూ పేదల పక్షానే ఉంటుందని స్పష్టం చేశారు. డీపీఆర్ లేకుండా మార్కింగ్ ఎట్లా చేస్తావ్ రేవంత్.. నిన్ను ఎన్నుకుంటే పేదల బతుకు ఇట్లా ఆగం చేస్తావా? గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరిట క్రమబద్ధీకరణ చేసింది. వాటిని భారాస స్థిరాస్తి వ్యాపారులు పేదలకు విక్రయించారు. మళ్లీ ఇప్పుడు ఆ పార్టీ నేతలే మొసలి కన్నీరు కారుస్తున్నారు. చెరువులన్నీ క్లీన్ చేయండి అభినందిస్తాం. డ్రైనేజీ నీరు మూసీలో కలవకుండా చూడండి. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు. అందులో విష రసాయనాలు కలుస్తున్నాయి. వాటిని అరికట్టి డైవర్షన్ చెయ్యి చాలు. ఎక్కడైనా ఎస్టీపీలు పనిచేస్తున్నాయా? పనిచేస్తే ఇంకా దుర్గంధం ఎందుకుంది. గత సీఎం హుస్సేన్ సాగర్‌ను ఎందుకు బాగు చేయలేదు. సచివాలయం బఫర్ జోన్‌లో కట్టలేదా? పేదల ఉసురు మంచిది కాదు.. బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటాం. శుక్రవారం జరిగే మహాధర్నాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలి‘ అని ఈటల పిలుపునిచ్చారు.

# అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందేలా చూడాలి

## ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**సూర్యాపేట అక్షిత ప్రతినిధి ::**

అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందేంలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖీలో పాల్గొన్నారు. జిల్లాకు విచ్చేసిన గవర్నర్ కు ముందుగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూర్యాపేట జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు వివరించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్నప్రజల రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమన్నారు. అందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న475 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమన్నారు. స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకించి సూర్యాపేట లాంటి జిల్లాలోని ప్రజలను దారిద్రరేఖ నుండి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరముందన్నారు. సూర్యపేట జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు బాగున్నాయని, భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారత పై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు వారు తయారు చేసిన చేతి వృత్తుల ప్రదర్శనలో గుర్తించానని చెప్పారు. అలాగే స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళలను సమాజానికి తెలియజేయాలని అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తిగా పొంది అభివృద్ధి చెందుతారని అన్నారు . మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని, సమాజంలో ఉన్న చివరి మనిషి వరకు అభివృద్ధి ఫలాలు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు .దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు. సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 96.91% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యతోపాటు, చిన్న చిన్న చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, చిన్న చిన్న పరికరాల వంటివి తెలియజేస్తే వారు ఇంకా విజ్ఞానవంతులు కావడానికి అవకాశం ఉందని అన్నారు. అనంతరం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తక్కువ వ్యవదిలోనే దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, తలసరి ఆదాయంలో సైతం ముందున్న రాష్ట్రంగా ముందుకు వెళుతున్నదని, ప్రత్యేకించి ఐటి, సాఫ్ట్ వేర్, ఫార్మా, సైన్స్ రంగాలలో తెలంగాణ దేశంలోనే కాకుండా, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదన్నారు. వ్యవసాయంలో సైతం ముందుందని, 28 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను వ్యవసాయానికి కేటించడం జరిగిందన్నారు.

# రాహుల్ ఆలోచనలకు భిన్నంగా రాష్ట్ర కాంగ్రెస్

## ఫిరాయింపులను ప్రోత్సహించడం ఆశ్చర్యం

## ఫిరాయించిన వారికే ప్రత్యేక గుర్తింపు

## పోచారం శ్రీనివాసరెడ్డికి సలహాదారు పదవా

## ఏఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కేసీఆర్‌లాగే కాంగ్రెస్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని అంటూ ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు భిన్నంగా పార్టీ నడుస్తోందని తెలిపారు. పార్టీ ఫిరాయించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందనే అభిప్రాయాన్ని కల్గించే విధంగా పార్టీ వ్యవహారం ఉన్నట్లు పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో పోచారం ఇంట్లో సమావేశం నిర్వహించడాన్ని ఎమ్మెల్సీ తీవ్రంగా తప్పుబట్టారు. ముఖ్య అనుచరుడి హత్యతో తీవ్ర మనోవేదనకు గురైనఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై కూడా అసహనాన్ని వ్యక్తం చేస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక తీవ్ర మానసిక వ్యధతో ఏఐసీసీ చీఫ్‌కు జీవన్ రెడ్డి లేఖ రాశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గురించి లేఖలో సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నన్ను అగౌరవంగా, అవమానంగా చూస్తోంది. నా భవిష్యత్తు కార్యాచరణ పార్టీనే మార్గదర్శకం చేయాలి. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్‌లో తనకు జరుగుతున్న అన్యాయం, పరిణామాలను వివరిస్తూ ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ అనుచరుడిగా భావించే సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని హత్య చేశాడని వెల్లడించారు. పదేండ్లు అనేక దౌర్జన్యాలను ఎదుర్కొన్నామని.. కాంగ్రెస్ ముసుగు కప్పుకొని మళ్ళీ దౌర్జన్యాలు చేస్తామంటే ఎలా భరించాలని అడిగారు. పార్టీని కన్నతల్లి అనుకున్నానని.. పార్టీ తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌పై పోటీ చేయమంటే చేశానన్నారు. నన్ను ప్రతిపక్షాలు ఏకాకిని చేసి హేళన చేసినా తట్టుకొని నిలబడ్డాను. పార్టీ అధిష్ఠానం నా గౌరవాన్ని కాపాడతానని నోటిమాటగా చెప్పింది. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు ఉన్నాడు. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి. పది మంది ఎమ్మెల్యేలు లేకపోతే ప్రభుత్వం కొనసాగాదా.. రాహుల్ ఏం చెప్తున్నాడు. మనం ఏం చేస్తున్నాం. మా పార్టీ నాయకుడు గంగారెడ్డిని చంపిన వ్యక్తి బీఆర్ఎస్ తరపున ఎన్నికల్లో డబ్బులు పంచారు. గంగారెడ్డిని చంపిన సంతోష్‌పై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి. గంగారెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నేను ప్రపోజ్ చేశారు. ఎవరి అండదండలు చూసుకొని సంతోష్ మా నాయకుడిని చంపాడు అంటూ ఆయన ప్రశ్నలు కురిపించారు. అలాగే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై కూడా జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘కాంగ్రెస్ పార్టీ పుట్టిందే మా ఇంట్లో అంటున్నాడు. మీ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ పుడితే పరాయి ఇంటికి ఎందుకు వెళ్ళాడు. సంజయ్ ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీకి ఓటేశాడా.. నేను రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. సంజయ్ చొక్కారావు మనవడిని అని చెప్పుకుంటున్నారు. ఇందిరా గాంధీ కష్టకాలంలో ఉన్నప్పుడు చొక్కారావు జనతా పార్టీలో చేరాడు. సంజయ్ టీఆర్ఎస్‌లో ఎన్నడూ లేడు. అక్కడి ఉద్యమ నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల సంజయ్ తెరపైకి వచ్చాడు. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలో చేరతామంటే ప్రజాస్వామ్యం ఉంటుందా. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కేసీఆర్ పరిస్థితి ఏమయిందని అంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పైనా ఎమ్మెల్సీ విరుచుకుపడ్డారు. భట్టికి ప్రతిపక్ష నేత హోదా పోవడానికి కారణం పోచారమన్నారు. పోచారం లాంటి వాడిని పార్టీలో చేర్చుకోవడం ఏంటి? పోచారం సలహాదారుడు ఏంటి. పార్టీ ఫిరాయింపుల క్రమబద్ధీకరణ విషయంలో పోచారం సలహాలు ఇవ్వగలడు అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.నేను నిద్రలేని రాత్రులు గడుపుతున్నాను. పార్టీని వదిలి వెళ్ళాలనే ఆలోచన చేయలేకపోతున్న. అవమానాలు భరించుకుంటూ ఉండాలా? రేవంత్ మా నాయకుడు. ఆయన్ని తప్పకుండా కలుస్తాను. కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన మా వ్యక్తిగతం అని పీసీసీ చీఫ్ భావిస్తే నేనేం చేయగలను. పార్టీ పట్ల గౌరవం లేకనే నేను ఇక్కడి దాకా వచ్చానా.. ఇప్పటికీ నాకు పార్టీపై గౌరవం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తోంది. నేను రాజకీయం చేయడం లేదు. సంజయ్ భుజాలు తడుముకుంటున్నాడు. మా పార్టీ నాయకుడిని చంపిన నిందితుడు సంజయ్ అనుచరుడు కాదని చెప్పగలరా.. సంజయ్ ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకి క్లారిటీ లేదా.. దానం నాగేందర్‌కు ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని సమర్థించడం లేదు. నేను ఎప్పుడూ పార్టీ ఫిరాయించలేదు. నాకు నేనుగా మంత్రి పదవికి రాజీనామా చేశారు. పదేండ్లలో నేను పార్టీని నిలబెట్టాను. రాహుల్ ప్రధాని కావాల్సిందే. నామినేటెడ్ పదవులు మాకు ఇవ్వాలి. పార్టీలో మాదే ఆధిపత్యం ఉండాలి అంటే ఎలా. పార్టీ ఫిరాయించి ముసుగేసుకొని దౌర్జన్యం చేయడం బ్లాక్ మెయిల్ కాదా. నా మానసిక పరిస్థితి అర్థం చేసుకోండి. పార్టీ ఫిరాయింపులు జరిగాయో లేదో క్లారిటీ లేకుండా పోతుంది. నేను పార్టీకి అంతర్గతంగా లేఖ రాశాను. ఆవేదన భరించలేక బయటకి చెప్పుకుంటున్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# ప్రజలు, రైతుల కోసం జైలుకు వెళ్లడానికి సిద్ధమే



## ఒకటి రెండేండ్లు జైలులో ఉండడానికి వెనకాడం

## కాంగ్రెస్ చీటింగ్‌పై అందరూ కలిసి కేసులు పెట్టాలి

## రైతుబంధు, రుణమాఫీ చేయనందుకు నిలదీయాలి

## ఆదిలాబాద్ సభలో పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు



**ఆదిలాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఈ రాష్ట్ర ప్రజలు, రైతుల సంక్షేమం కోసం జైలుకు పోవడానికి కూడా రెడీగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైలుకు పోవడానికి రెడీ.. ప్రజలు, రైతుల కోసం ఒకట్రెండు ఏండ్లు జైల్లో ఉండేందుకు సిద్ధం. ఎవనీ అయ్యకు భయపడేది లేదు. తప్పకుండా కాంగ్రెస్‌ను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయి. అసలు చీటింగ్ కేసులు ఎవరి మీద పెట్టాలి.. తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేసిన ఈ చార్ సౌ బీస్‌గాని మీద కేసులు పెట్టాలి. రైతుబంధు ఎగ్గొట్టి, రుణమాఫీ చేయనందుకు రైతులు కేసులు పెట్టాలి. 2 లక్షల ఉద్యోగాలని చెప్పి.. ఇప్పటి వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వనందుకు యువత కేసులు పెట్టాలి. ఇలా అన్ని వర్గాలు పోలీసు స్టేషన్ల ముందు లైన్లు కట్టి చీటింగ్ కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఈ రాష్ట్రంలో మిగలడు అని కేటీఆర్ తెలిపారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నేతలను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన రైతన్నల ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ నుంచి ఉదయం ఏడున్నరకు వెళ్లినం.. కానీ కాంగ్రెస్ పాలన ఎట్ల ఉందంటే.. అన్ని పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. మేడ్చల్ వద్దనే 45 నిమిషాలు పట్టింది. ఇక డిచ్‌పల్లి వద్ద కొందరు మహిళలు రోడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నా చేస్తున్నారు. ఏం కష్టమొచ్చింది అని దిగాను. వాళ్లు పోలీసోళ్ల భార్యలు. వన్ పోలీసింగ్ కావాలని డిచ్‌పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్నారు. ధర్నా చేస్తున్న మమ్మల్ని రక్తం కారేలా గుంజుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆ ఆడబిడ్డలు. అఖరికి కాంగ్రెస్ పాలనలో పోలీసోళ్ల భార్యలు ధర్నాలు చేసే పరిస్థితి.. వారు కూడా పోలీసోళ్ల చేతిలో దెబ్బలు తినే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ మండిపడ్డారు. పోలీసులను కోరుతున్నా.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ఇలాంటి కిరాతక పనులు బీఆర్ఎస్ పాలనలో చేయలేదు. మంత్రినో, కంత్రినో ఫోన్ చేస్తే ఆగం కాకండి.. న్యాయం, ధర్మం ప్రకారం నడుచుకోండి. పోలీసులైనా, అధికారులైనా ఎక్స్‌ట్రాలు చేస్తే పేర్లు రాసిపెట్టి మిత్తితో సహా ఇస్తాం. రేవంత్ రెడ్డి రాజు, చక్రవర్తి కాదు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులతోనే కొట్లాడినం.. వీడెంత చిట్టినాయుడు.. గింతంత మనిషి.. వాని చూసి ఆగం కావొద్దు. ఉద్యోగులు పద్ధతి ప్రకారం ఉద్యోగం చేయండి. అతికి పోతే మా టైమ్ వచ్చాక మిత్తితో సహా ఇస్తామని కేటీఆర్ హెచ్చరించారు. దే ఆదిలాబాద్‌లో ఖానాపూర్ చెరువు వద్ద 2 వేల ఇండ్లు కూలగొట్టేందుకు అధికారులు వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆ ఇండ్లకు పర్మిషన్లు, పట్టాలు ఇచ్చారు. బాధితుడు బొడిగెం గంగన్న నాలుగు తిట్లు తిట్టిండు. ఇల్లు కూలగొడితే ఎవడన్న ఊకుంటాడా..? ఆయన తిట్టిండని ఆయన మీద కేసు పెట్టారు.. జైల్లో పెడుతారట.. వంద రోజుల్లో అన్ని చేస్తానని తప్పించుకున్న లుచ్చాగాళ్ల మీద కేసులు పెట్టాల్నా.? పేదల మీద కేసులు పెట్టాల్నా..? అల్లం బెల్లం ఇస్తామని అడ్డగోలు మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్న లుచ్చాగాళ్లపై చీటింగ్ కేసులు పెట్టాలి. రైతుల మీద కేసులు పెడుతాం అంటే ఊరుకునేందుకు సిద్ధంగా లేమని కేటీఆర్ తేల్చిచెప్పారు.



# ప్రజాస్వామ్యం,పౌరసత్వం గ్రామాల అభివృద్ధిలో యువత పాత్ర కీలకం




**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ సుబేదారి లోని అసు%శీ%త భవనం నందు ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూషన్ బెంగళూరు సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల కోఆర్డినేటర్ కరుణారావు ఆధ్వర్యంలో వరంగల్ హనుమకొండ జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాల యువతకు ప్రజాస్వామ్యం పౌరసత్వం గ్రామ గ్రామీణ అభివృద్ధిలో యువత పాత్ర అనే అంశం పైన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఇన్స్పెక్టర్ వెంకన్న హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో గ్రామాలలోనే అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ముఖ్యంగా పిల్లలు మహిళలు వేధింపుల గురవుతున్నారని అనేక కారణాల వలన ఇటువంటి వేధింపులకు గురైన మహిళలు పిల్లలు అభివృద్ధికి దూరంగా ఉంటున్నారని కావున గ్రామీణ యువత ప్రజాస్వామ్యం పౌరసత్వమును అంశంతో పాటు గ్రామీణ స్థాయిలో గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు ఈ యొక్క కార్యక్రమం ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ,లోడి ఎన్జీవో, రికార్డు ఎన్జీవో సిరి ఎన్జీవో సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువతకు ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూషన్ బెంగళూరు కోఆర్డినేటర్ కర్ణారావు మై ఛాయిస్ ఫౌండేష కోఆర్డినేటర్ క్రాంతి ,ఆర్ట్స్ కాలేజీ అసిస్టెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ సిహెచ్ చంద్రమౌళి హాజరై రిసోర్స్ పర్సన్ గా వచ్చిన యూత్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆయా ప్రాంతాల నుంచి సుమారు 50 మంది యూత్ తో పాటు ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఇసంపల్లి సుదర్శన్ ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్ , వీరబాబు,కె సురేష్ కుమార్, కవిత డాక్టర్ పరికి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నన్నపునేని నరేందర్‌ను కలిసిన నరకాసుర వధ ఉత్సవ కమిటీ.



**వరంగల్, అక్షిత బ్యూరో:**

దీపావళి పర్వదిన సందర్బంగా ఈ నెల 30 వ తేదీన ఉర్సుగుట్ట వద్ద నిర్వహించే నరకాసుర వధ కార్యక్రమం కు హాజరు కావాలని గురువారం తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ గారిని కలిసి శాలువా తో సన్మానించి పూలబొకే ఇచ్చి వేడుకలకు హాజరు కావాలని ఆహ్వానాన్ని అందచేసిన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కార్పొరేటర్ మారుపల్ల రవి ఉత్సవ కమిటీ సభ్యులు శతపతి శ్యామల రావు,అవునూరి రామ్మూర్తి, వనం కుమార్, మారుపల్ల గౌతమ్ దూడ కొమురెల్లి, కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులను స్మరిస్తూ సైకిల్ ర్యాలీ పాల్గొనండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్, అక్షిత బ్యూరో:**

శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరిస్తూ యువత సైకిల్ ర్యాలీ ఉత్సాహం పాల్గొనాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏజె పెడల్స్, ట్రై సిటీ సైకిల్ రైడర్స్ సంయుక్తంగా ఈ నెల 27వతేదిన ఉదయం 6గంటలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి ప్రారంభిస్తున్న సైకిల్ ర్యాలీకి సంబందించిన ప్రచార పోస్టర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం సిపి కార్యాలయములో ఆవిష్కరించారు.ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేటి బిజీ జీవితంలో సైకిలింగ్ చేయడం కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం అవసరమని, సైకిలింగ్ చక్కటి వ్యాయమని, యువత ఈ ర్యాలీ లో అధిక సంఖ్య లో పాల్గొని పోలీస్ అమరవీరుల కుటుంబాలకు బాసటగా నిలవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏజె పెడల్స్ యాజమాన్యం జయంత్, వరుణ్, ఆనంద్ ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్ సభ్యులు అనుమాండ్ల విద్యాసాగర్, కంకణాల సుధాకర్ రెడ్డి, కేదాసి వెంకటేశ్వర కుమార్, ఎంవి ప్రసాద్, రాజిరెడ పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావుకు అభినందనలు



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తొలినుంచి సేవలందించే వారికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డిలు న్యాయం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ అన్నారు. గురువారం కొమరబండలోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు కు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రామారావు మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేశారని వారి సేవలను గుర్తించిన కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి న్యాయం చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. గ్రంథాలయ చైర్మన్ గా జిల్లాలో ఉన్న అన్ని గ్రంథాలయాలతో పాటు కోదాడ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలి అన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ బాణాల అబ్రహం మాదిగ కోదాడ పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్న మాదిగ నాయకులు పప్పుల నరసయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమకు వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్న కమ్యునిస్టులపై తప్పుడు రాతలు సరికావు

### సీపీఎం,సీపీఐ ఆధ్వర్యంలో పత్రికల ప్రతుల దహనం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



రామన్నపేటలో ఏర్పాటు చేసే సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా క్షేత్ర స్థాయిలో నికరంగా పోరాడుతున్నది కమ్మునిస్టులేనని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ అన్నారు.కాలుష్య నియంత్రణ బోర్డు నోటిఫికేషన్ వేసిన నాటి నుండి సీపీఎం,సీపీఐ పార్టీలు అగ్రభాగాన ఉండి పోరాటం చేస్తుంటే నమస్తే తెలంగాణ పత్రిక రాష్ట్ర ప్రజలను తప్పు తోవ పట్టించే విదంగా లెఫ్ట్ పార్టీలు పోరాటం చేయటం లేదని ,ఊసే లేదని వార్త ప్రచురించినందుకు నిరసనగా సీపీఎం,సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లలో నమస్తే తెలంగాణ పత్రిక ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత 40 రోజులుగా నిత్యం సిపిఎం,సీపీఐ ప్రజా సంఘాలు దశలవారీగా పోరాటం నిర్వహించడం జరిగింది రౌండ్ టేబుల్ సమావేశంలో ,కలెక్టర్కు విన్నవించడంలో, ఫ్యాక్టరీ స్థలం వద్ద నిరసన తెలుపడం, సదస్సులో ముందు ఉండడం జరిగింది. అన్ని కార్యక్రమాలలో ముందుండి నడిపించిన కమ్యూనిస్టు పార్టీలు లేవు అని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు.పత్రికలు వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ఇలా తప్పుదోవ పట్టించే వార్తలు ప్రచురించరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,సీపీఐ మండల నాయకులు ఊట్కూరి కృష్ణ,సీపీఎం మండల నాయకులు కందుల హనుమంతు, కల్లూరి నగేష్,బావాండ్లపల్లి బాలరాజు,ఊట్కూరి భాగవంతం,నాగటి ఉపేందర్,గొరిగే సోములు,రామన్నపేట టౌన్ కార్యదర్శి మునికుంట్ల లెనిన్,శానాగొండ వెంకటేశ్వర్లు,బావాండ్లపల్లి సత్యం,పులి బిక్షం,రాజమల్లు,గుండాల బిక్షం,శానాగొండ రాము,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి కాలనీ సమస్య ను పరిశీలించిన బి.ఆర్. ఎస్ నేత రవి యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి కాలనీలో గురువారం రోజు బీ.ఆర్. ఎస్ యువ నాయకుడు మరబోయిన రవి యాదవ్ పర్యటించి అక్కడ ఉన్న అండర్ పాస్ బ్రిడ్జ్ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి సమస్యలు ఎక్కువ అవుతున్నాయని, కానీ తక్కువ కావట్లేదన్నారు. గత 20 ఏళ్ల నుండి ప్రతి ఒక్క నాయకుడు పదవిలో ఉన్నప్పుడు సమస్య ను వచ్చి చూడడం, మంచి చేస్తామని చెప్పడం జరుగుతుందే తప్పా ఇంతవరకు ఎటువంటి అధికారి గాని, ఏ పార్టీ నాయకుడు గాని పట్టించుకోవడమే జరగలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, పార్టీలు మారుతున్నాయి గాని ఒక్క నాయకుడు కూడా వచ్చి దాని పరిష్కారం చేద్దామని చెప్పి ఒక్క అడుగు ముందుకు వేయలేదన్నారు. ఎంతో మందికి రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుంది ఎంతోమంది ఈ పాపి రెడ్డి కాలనీ వాసులకు మరియు వలస వచ్చిన కూలీలే వాళ్లకు సహాయం చేయకపోగా వాళ్ళని ఇంకా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.. ఎమ్మెల్యేలు, కార్పరేటర్లు పదవి కోసం పాట్లు పడుతున్నారు గాని ప్రజల కోసం ఏమాత్రం ఆలోచించడం లేదు. హైడ్రా పేరుతో నిరుపేద ఇల్లులను కూలగొట్టడం వాళ్ళని ఇబ్బంది పెడుతున్నారు తప్ప దానివల్ల ఏమి మంచి జరుగుతుందని ప్రశ్నిస్తున్నాను. రోజుకి 30 వేల నుండి 40000 మంది ప్రజలు వెళ్లేదారి దాని పట్టించుకోవడం లేదు ఈ ప్రభుత్వం ఎన్నో రోజులు ఉండదు మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది ఈ నాయకులకు ఎలా బుద్ధి చెప్పాలో అలా బుద్ధి చెబుతుందన్నారు. 2021 లో 20 లక్షలు పెట్టి మరమ్మత్తులు చేపించారాని, ఎమ్మెల్యే గాంధీ. మరి 20 లక్షలు పెడితే పరిస్థితి ఇలాగే ఉంటుందా అని ప్రశ్నిస్తు ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్య మాటలు చెప్పుతూ ముందుకు సాగుతూ పోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా మీ గల్ల పెట్టెలు నింపుకోకుండా ప్రజల కోసము ఒక రూపాయి ఖర్చు పెట్టడానికి ముందుకు రావాలని కోరుతున్నాను. ఈ అండర్పాస్ బ్రిడ్జి సమస్య పరిష్కరించకపోతే ఇంకా పెద్ద ఎత్తున అందులోనా చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ వారిని అడుగు అడుగున హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. ఎన్ రాములు,రాజేశ్వరమ్మా, లింగం శీను,బుయ్య మల్లేష్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్,ప్రసాద్, శ్రీశైలం యాదవ్,నవీన్ గౌడ్, గంగాధర్ గౌడ్ సత్యనారాయణ గౌడ్,రాజు గౌడ్,మున్నా,చారి, గడ్డం శ్రీను, ప్రభాకర్ గౌడ్,రాజు, రమాదేవి, శేషికాల, సుజాత గౌడ్,స్వరూప,దివ్య, నీరూప,సుజాత, సాయి నందన ముదిరాజ్, పట్లోళ నరసింహా రెడ్డి,రెవెళ్ల జమ్మయ్య తదితరులు పాలుగోన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన ఆకారపు ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను, పెరికేడు గ్రామంలో ఇటీవల మరణించిన బొమ్మర కుమారస్వామి కుటుంబ సభ్యులను పెరికేడు గుంటూరు పల్లెకు చెందిన పెద్దబ్బాయి అనారోగ్యంతో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పెద్దబ్బాయిని గురువారం రోజు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. అనంతరం ఇటీవల ఎంబీబీఎస్ సాధించిన బురహాన్ పల్లి గ్రామానికి చెందిన రమ్యకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ మాజీ ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎండి నహీం రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచంలో ఉద్యోగం కావాలంటే నైపుణ్యత అవసరం- సెందిల్ కుమార్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలో సమర్థనం ట్రస్ట్ బెంగళూరు ఆధ్వర్యంలో విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వారిచే అక్టోబర్ 1 వ తేదీన ప్రారంభమైన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని తనిఖీ మరియు విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమానికి సమర్థనం దివ్యంగుల సంస్థ రిపోర్టింగ్ మేనేజర్ సెంథిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా సెంథిల్ కుమార్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యత లేనిదే ఉద్యోగం రాదని డిగ్రీ ఉన్నప్పటికీ కంప్యూటర్ కమ్యూనికేషన్ స్కిల్స్ లేనట్లయితే ఉద్యోగంలో రానించలేరని విద్యార్థులందరూ ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రం నిర్వాహకులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు స్టడీ మెటీరియల్ లను అందించారు.ఈ కార్యక్రమంలో సమర్థానం దివ్యాంగుల సంస్థ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ నల్లపు శ్రావణ్ కుమార్ శ్రీహరి ఉమా శంకర్ ఖమ్మం శిక్షణ కేంద్రం మేనేజర్ అఖిల తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన పూర్తి స్థాయి వ్యతిరేకతను వాస్తవికంగా నివేదిక పంపాలి.

**ఎసెన్షియల్ కమిటీకి పంపే రిపోర్టును బహిరంగపరచాలి.**

**రామన్నపేట అఖిలపక్షాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జండగికి వినతి**

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

రామన్నపేటలో ఆదాని-అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనకై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో పూర్తి స్థాయిలో వ్యతిరేకత తెలిపినందున ఎసెన్షియల్ కమిటీకి వాస్తవికంగా నివేదిక పంపి పరిశ్రమ రాకుండా చూడాలని రామన్నపేట పర్యావరణ పరిరక్షణ వేదిక,అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జండగి కి కలక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్బంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రామన్నపేటలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో దాదాపుగా 10వేల మంది పాల్గొన్నారు.వచ్చిన ప్రతీ వారు సిమెంట్ కాలుష్య పరిశ్రమ మాకొద్దు,మా ప్రాంతాన్ని కలుషితం చేయొద్దు అంటూ వ్యతిరేకించారు.అన్ని గ్రామాల ప్రజలు పరిశ్రమకు వ్యతిరేకంగా మాట్లాడాలని పనులు వదులుకొని మరీ వచ్చి అభిప్రాయాలు తెలిపారు కావున పూర్తిస్థాయిలో వ్యతిరేకంగా వచ్చిన అభిప్రాయాలను వాస్తవికంగా నివేదిక ఇవ్వాలని,పంపిన నివేదికను బహిరంగపరచి ప్రజాలముందు ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యం. డి జహంగీర్,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి,మండల అధ్యక్షులు




సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జల్లెల పెంటయ్య, కో-కన్వీనర్ యం.డి రెహాన్,బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య,సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ,సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ సర్పంచ్ గోదాసు పృద్వీరాజ్,టిడిపి మండల నాయకులు ఫజల్ బేగ్,జమీరొద్దీన్, యండి.అక్రమ్, డిఎస్పీ మండల నాయకులు నకిరేకంటి నరేందర్,బావాండ్లపల్లి బాలరాజు,గొరిగే సోములు,బీఎస్పీ మండల నాయకులు నోముల రాజు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# మైక్రో ఆర్.ఎన్.ఏ ల ప్రజాసైన్స్‌కు నోబెల్



ఈ సంవత్సరం వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతిని ఇద్దరు అమెరికన్ శాస్త్రవేత్తలకు అక్టోబర్ 7న ప్రకటించారు. విక్టర్ అంబ్రోస్ (యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ మెడికల్ స్కూల్), గ్యారీ రూవ్‌కున్ (మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ అండ్ హార్వర్డ్ మెడికల్ స్కూల్)లు మైక్రో ఆర్.ఎన్.ఏ లను ఆవిష్కరించినందుకు నోబెల్‌ను ప్రకటించారు. జన్యు వ్యక్తీకరణ అనే ఒక జీవ ప్రక్రియలో మైక్రో ఆర్.ఎన్.ఏ లు తీసుకునే కీలక పాత్రపై జరిగిన పరిశోధన ఇది. ఇందులో అనేక సంభావ్యతలు, భవిష్యత్ పరిశోధనావకాశాలు ఉన్నాయి. కానీ, ఈ పరిశోధన తక్షణ రోజువారీ ఉపయోగాల గురించి వెంటనే చెప్పలేము.ప్రతి జీవకణ డి.ఎన్.ఏ లలో ఉండే క్రోమోజోములలో జన్యు సమాచారం నిక్షిప్తమై ఉంటుంది. డి.ఎన్.ఏ ముక్కలే జీన్స్. ఈ జీన్స్ ఎం.ఆర్.ఎన్.ఏ లు (మెసెంజర్ ఆర్.ఎన్.ఏ)గా మారతాయి. అవి మళ్లీ, కణ ద్రవంలో ప్రోటీన్లను సంశ్లేషిస్తాయి. ఈ ప్రోటీన్లు కణంలో వివిధ పనులు నిర్వహించే పని వాళ్ళ లాంటివి. ప్రతి ప్రాణి జీవ కణంలోనూ క్రోమోజోములు, జన్యువులు ఒకే విధంగా ఉంటాయి. కానీ వివిధ జీవ కణాలు వివిధ రకాలైన పనులను చేయడం చూస్తాం. ఉదాహరణకు కండర కణజాలం వేరు, నాడీ కణజాలం వేరు. ఏయే ప్రోటీన్లు అవసరమో అవి మాత్రమే తయారయ్యేట్టు, జన్యు నియంత్రణ జరుగుతూ ఉంటుంది. శరీర అంత: పర్యావరణంలో జరిగే మార్పులకు అనుగుణంగా జీవకణాలు తగిన విధులను నిర్వహిస్తూ ఉంటాయి. ఈ ప్రక్రియలకు విఘాతం కలిగినప్పుడు, క్యాన్సర్, దయాబెటిస్, ఆటో ఇమ్యూన్ జబ్బులు రావడం చూస్తాం.

### మైక్రో ఆర్.ఎన్.ఏ లు

శాస్త్రవేత్తలు 1960లలో జీవకణాలలో కొన్ని కారకాలను (ట్రాన్స్‌క్రిప్షన్ ఫ్యాక్టర్లు)ను కనుగొన్నారు. ఇవి జీన్స్‌కు అతుక్కొని ఉండే ప్రోటీన్లు. ఏ జన్యువులు ఎం.ఆర్.ఎన్.ఏ లుగా మారాలో ఇవి నిర్దేశిస్తాయి. జన్యు నియంత్రణ జరిగే ప్రక్రియ ఇదే అనుకునేవారు. జన్యు నియంత్రణలపై 1980లలో రాబర్ట్ హెూర్విట్జ్ ల్యాబ్‌లో అంబ్రోస్, గ్యారీ పనిచేశారు. రాబర్ట్ హెూర్విట్జ్, 2002 నోబెల్ బహుమతి గ్రహీత. ఈయన ఏలిక పాముల (సి.లెగాన్స్ జాతి)పై పరిశోధన చేశాడు. వీటిలో కణాల మృతిపై జన్యు నియంత్రణ ఏ విధంగా ఉంది? అనే పరిశోధనకే నోబెల్ బహుమతి వచ్చింది. ఇప్పుడు ఏలిక పాములను, పరిశోధనలకు బాగా పనికి వచ్చే నమూనా జీవులుగా భావిస్తున్నారు. ఈ నెమటోడ్లలో ఉత్పరివర్తనాల వల్ల కొన్ని పొడవుగా, కొన్ని పొట్టిగా, ఉంటాయి. పొడవు రకాల ఏలిక పాముల జన్యువులు (లిన్-4), పొట్టి వాటిని (లిన్-14) అణచి ఉంచడం వల్ల, ఇది జరుగుతోందని అంబ్రోస్ కనుగొన్నాడు. అయితే ఇది ఏ విధంగా జరిగేదీ అప్పుడు తెలీదు.అయితే తరువాత, అంబ్రోస్ హార్వర్డ్ యూనివర్సిటీలో, ఒక స్వతంత్ర పరిశోధకుడిగా తన పరిశోధన లిన్-4 జన్యువు డూప్లికేటింగ్‌పై కొనసాగించాడు. అయితే ఆయన సంగ్రహించిన ఆర్.ఎన్.ఏ మరీ చిన్నది కావడంతో పెద్దగా ఉపయోగపడలేదు. ఇదే సమయంలో, మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ అండ్ హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో రూవ్‌కున్ లిన్-14పై పరిశోధనలు చేశాడు. ఇద్దరూ, తమ పరిశోధన ఫలితాలను ఒకరికొకరు పంచుకున్నారు. లాభాపేక్ష కోసం రహస్యాలు పాటించడం కాకుండా, పరిశోధనా ప్రయోజనాల కోసం (ఓపెన్ సైన్స్/ప్రజాసైన్స్ కోసం) పంచుకున్నారు. లిన్-4 జన్యువు, లిన్-14ను అడ్డుకోవడం ద్వారా కాకుండా, ప్రోటీన్ ఉత్పత్తిని నియంత్రించడం ద్వారా పనిచేస్తుందని, కురచ ఆర్.ఎన్.ఏ ల పాత్ర ఇందులో ఉందని వారిద్దరూ కనుగొన్నారు. జన్యు నియంత్రణకు సంబంధించిన ఇది ఒక సరికొత్త విషయం. ఈ అధ్యయనాలు, 1993లో 'సెల్' పత్రికలో ప్రచురింపబడ్డాయి. అంబ్రోస్ 2001లో ఈ కురచ ఆర్.ఎన్.ఏ లకే 'మైక్రో ఆర్.ఎన్.ఏ' అనే పేరు పెట్టాడు.కానీ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, అంబ్రోస్ 1992లో హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి రాజీనామా చేశాడు (1984 నుండి అక్కడే పనిచేస్తున్న ఆయన, కొనసాగడానికై చేసుకున్న దరఖాస్తును తిరస్కరించడంతో ఆయన రాజీనామా చేశాడు). ఆ తర్వాత డార్ట్ మౌత్ కాలేజీలో, మసాచుసెట్స్ యూనివర్సిటీలో చేరి తన జీవితంలో తరువాత అధ్యాయాన్ని ప్రారంభించాడు. అంబ్రోస్ స్వయంగా ప్రయోగాలు చేయడానికి ఆసక్తి చూపేవాడని ఆయన దగ్గర చదువుకున్న విద్యార్థులు అంటారు. ముఖ్య శాస్త్రవేత్తలు సాధారణంగా పరిపాలనా అంశాల మీద, నిధుల మీద శ్రద్ధ పెడుతూ ఉంటారు. కానీ అంబ్రోస్‌కు ప్రయోగశాలలో ప్రత్యక్షంగా ఉండి పని చేయడం మీద ఎక్కువ ఆసక్తి. పరిశోధనలను ఉమ్మడిగా అందరితో కలిసి పంచుకోవాలనే ఆయన స్వభావమే హార్వర్డ్‌లో చాలామందికి బహుశా సరిపడకపోయి ఉండవచ్చు. అందుకే ఆయన కొనసాగింపును తిరస్కరించి ఉంటారని చాలామంది భావిస్తారు.

### కీలకంగా మారుతున్న జన్యు నియంత్రణలు

అంబ్రోస్, రూవ్‌కున్ లు తమ కొత్త ఆవిష్కరణలను వెల్లడించినప్పుడు చాలామంది అప్పట్లో పట్టించుకోలేదు. బహుశా అది ప్రత్యేక సందర్భంలో తప్ప, మిగిలిన సంక్లిష్ట జీవులకు అది వర్తించదని సి.ఎలిగాన్స్ అనుకున్నారు. 2000 సంవత్సరంలో రూవ్‌కున్ బృందం ఇంకో మైక్రో ఆర్.ఎన్.ఏ (లెట్ 7)ను కూడా కనుగొన్నది. అది జంతు ప్రపంచంలో విస్తతంగా వ్యాపించి ఉన్నట్టు కూడా కనుగొన్నారు.

## గాంధీ గ్లోబల్ అవార్డు గ్రహీత - డాక్టర్ కోడి శ్రీనివాసులకు ఘన సన్మానం



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

డాక్టర్ కోడి శ్రీనివాసులు గత పది సంవత్సరాలుగా సామాజిక సేవా రంగంలో ముందుంటూ ఈ సంవత్సరం గాంధీజీ ఫౌండేషన్ స్థాపించి ఫౌండేషన్ ద్వారా అనేకమంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకుగాను గుర్తించిన తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ వారు మంగళవారం రోజు హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం నందు మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024ను తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్ బీసీ కమిషన్ రాష్ట్ర అధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్ చేతుల మీదుగా అందించి ఘనంగా సత్కరించారు. అవార్డు తీసుకున్న డాక్టర్ కోడి శ్రీనివాసులును స్థానిక నాంపల్లి గాంధీజీ పాఠశాలలో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కరోనా సమయంలో నిత్యావసర సరుకుల పంపిణీ హెూమియో మెడిసిన్ పంపిణీ కూతుర్లు కుమారులు లేని నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ పుట్టినరోజు సమయాలలో అనాథలకు అన్నదానం-నిత్యావసర సరుకులు పంపిణీ వరదలు సంభవించిన సమయంలో నిధుల సేకరణ వాటి పంపిణీ మొదలగు కార్యక్రమాల గురించి తెలుసుకున్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసిందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, రామేశ్వరి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీశైలానికి వరదప్రవాహం

నాలుగు క్రస్ట్ గేట్లు ఎత్తి నీటి విడుదల

శ్రీశైలం, :శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. గురువారం ఉదయం ప్రాజెక్టు నాలుగు క్రస్ట్ గేట్లను ఎత్తి నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు గేట్ల ద్వారా 41,590 క్యూసెక్కుల నీరు వస్తుండగా.. విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 28,92 క్యూసెక్కులు వరద వస్తున్నది. అలాగే సుంకేశుల నుంచి 1,18,776 క్యుసెక్కుల నీరు శ్రీశైలానికి వస్తున్నది. కాగా, సాయంత్రం వరకు రిజర్వాయర్‌కి 1,89,328 క్యూసెక్కుల నీరు ఇన్‌ఎ÷-లో వచ్చి చేరుతున్నది. ఈ క్రమంలో నాలుగు గేట్లను ఎత్తి 1,12,800 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. కుడి, ఎడమగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. కుడిగట్టు జల విద్యుత్ కేంద్రం ద్వారా 9127 క్యూసెక్కులు, ఎడమగట్టు జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా మరో 96,600 క్యూసెక్కుల వరద సాగర్ వైపు పరుగులు తీస్తున్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం నీటి నిల్వ 215 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం పూర్తిస్థాయిలో నీటి నిల్వ ఉందని అధికారులు వివరించారు.

# పోస్టల్ పథకాలపై ప్రత్యేక డ్రైవ్

## .....సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ మురళి కుమార్

**సంగారెడ్డి అక్టోబర్ 24 అక్షిత బ్యూరో:**

జిల్లా పరిధిలోని మానూర్ మండలం బోరంచ గ్రామంలో బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ను సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ ఎల్ వి మురళి కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఖాతాదారులను ఉద్దేశించి మాట్లాడుతూ పోస్టల్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం అయ్యేలా వార్షిక వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళు ్తన్నట్లు ఆయన తెలిపారు.తపాల శాఖలో ఉన్నటువంటి వివిధ లాభదాయకమైన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. "ఈచ్ వన్ రిచ్ వన్" ప్రచారంలో భాగంగా తపాల శాఖలో ఉన్నటువంటి వివిధ మంచి పొదుపు పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పోస్టల్ లో ఉన్న సేవలు సౌకర్యాలు సేవల పట్ల డివిజన్ పరిధిలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈనెల 23న మంత్లీ ఇన్కమ్ స్కీం, గ్రామీణ తపాలా జీవిత బీమా, టైం డిపాజిట్ పథకాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. నవంబర్ నెల 12న పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల పై ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు. డిసెంబర్ 11న సీనియర్ సిటిజన్స్ స్కీమ్, సేవింగ్ బ్యాంక్ అకౌంట్ ఖాతాల పై ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్టు చెప్పారు. వచ్చే సంవత్సరం 2025 జనవరి 20న మంత్లీ ఇన్కమ్ స్కీమ్ (ఏం ఐ ఎస్), టైం డిపాజిట్ (టి డి) పథకాలపై ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 12న పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పి పి ఎఫ్), సుకన్య సమృద్ధి అకౌంట్ (ఏస్ ఏస్ ఏ) పథకాలపై ప్రత్యేక డ్రైవ్ ఉంటుందని అన్నారు. మార్చి 7 న రికరింగ్ డిపాజిట్ (ఆర్ డి), సీనియర్ సిటిజన్స్ పథకాలపై డ్రైవ్ నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని పోస్ట్ ఆఫీస్ లలో ఈ డ్రైవ్ చేపడుతున్నామన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ పోస్టల్ పథకాలను



సద్వినియోగపరుచుకొని ప్రతి కుటుంబానికి భరోసా కల్పించాలని పోస్టల్ ఎస్పి సూచించారు. దీనితోపాటు "మిషన్ నో జీరో" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఏదో ఒక పోస్టల్ స్కీమ్ తప్పనిసరిగా చేరేలా ప్రణాళిక రూపొందించి తపాలా ఉద్యోగులను సమాయత్త పరిచి ముందుకు సాగుతున్నట్లు ప్రకటించారు. తపాలా ఉద్యోగుల నుద్దేశించి మాట్లాడుతూ తపాలా ఉద్యోగులు విధి నిర్వహణలో కష్టమైన ఇష్టపడి పని చేయాలని పిలుపు నిచ్చారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పని చేస్తున్న గ్రామీణ డాక్ సేవకుల పాత్ర మరువరానిదని అన్నారు. ఆసరా పెన్షన్ ల పంపిణీ, ఎన్ఆర్ఇజిఎస్ కూలీల వేతనాల చెల్లింపు, రైతుబంధు డబ్బులు, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సేవలు, వివిధ బ్యాంకులలో ఉన్నటువంటి డబ్బులు ఏ ఈ పి ఏస్ ద్వారా డ్రా చేసి ఇవ్వడంలో గ్రామీణ తపాలా ఉద్యోగులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పోస్టల్ ఎస్పి కొనియాడారు. రాబోయే రోజుల్లో తపాలా ఉద్యోగులు అందరు చురుకుగా పని చేసి తపాలా సేవలను అందరికీ వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోరంచ బిపో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సురేష్, ఎంటీఎస్ బానోత్ మురళి, తపాల సిబ్బంది, ఖాతాదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# బాణాసంచా దుకాణాలకు లైసెన్స్ తప్పనిసరి

## జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి వెల్లడి

**హైదరాబాద్, అక్షిత న్యూస్:**

నగరంలో దీపావళి పండగకు బాణసంచా విక్రయించే దుకాణాదారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సూచించారు. రిటైల్ దుకాణాలకు రూ.11 వేలు, హోల్ సేల్ దుకాణాలకు రూ.66 వేలు లైసెన్స్ ఫీజు నిర్ణయించినట్లు కమిషనర్ ప్రకటించారు. బాణ సంచా దుకాణాలను ఫుట్‌పాత్‌లు, జనావాసాల మధ్య ఏర్పాటు చేయవద్దని సూచించారు. అదేవిధంగా స్టాల్స్‌కు ఏర్పాటు చేసే విద్యుత్‌కు సంబంధించి నాణ్యమైన పరికరాలు ఉపయోగించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే అందుకు దుకాణాల యజమానులే బాధ్యత వహించాలని కమిషనర్ తెలిపారు. కాలనీలు, బస్తీలకు దూరంగా మైదానాలు, పెద్ద హాల్స్‌లో తగిన ్గ÷ర్ సేఫ్టీతో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి స్టాల్ వద్ద చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారంతా నిర్ణీత ఫీజును చెల్లించి జీహెచ్‌ఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. తాత్కాలిక ట్రేడ్ ఐడెంటిఫికేషన్ నంబర్ కోసం సిటిజన్ సర్వీస్ సెంటర్, జీహెచ్‌ఎంసీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన ఉత్తర్వులు, న్యాయస్థానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని సూచించారు.కొన్ని టపాసుల అమ్మకాలపై నిషేధం ఉందని, వాటి అమ్మకాలకు అనుమతి లేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణాదారుల తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

## చేనేత కార్మికులు ఆదుకోవడానికి ముందుకు రావాలి

### పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్

### తడక రమేష్ ని ఘనంగా సన్మానించిన చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేష్

**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి**

పేద చేనేత కార్మికులు ఆదుకోవడానికి ముందుకు రావాలని పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ అన్నారు.శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం రజితోత్సవ భవనంలో చేనేత జన సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఏర్పాటు చేసిన పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ సన్మాన కార్యక్రమంలో హాజరైన



వక్తలు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి స్వార్థంతో కాకుండా ఎదుటి వ్యక్తికి కష్టాల్లో ఉన్నవారికి ఆదుకున్నప్పుడే ఆ జన్మ ధన్యం అని చెప్పడం జరిగింది. 5 మంది నిరుపేద కార్మికులకు సహాయం చేసిన సన్మాన గ్రహీత తడక రమేష్ మాట్లాడుతూ నేను చేసిన సహాయం చిన్నదైనా దీన్ని ప్రేరణగా తీసుకొని భవిష్యత్తులో ఇంకా నిరుపేదలు అయినటువంటి వారికి సహాయం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. కర్నాటి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు వేశాల మురళి, శ్రీ మార్కండేశ్వర స్వామి ఆలయ చైర్మన్ సీత సత్యనారాయణ, ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు రాపోలు శ్రీనివాస్ ,సిల్క్ యరన్ అధ్యక్షుడు సూరపల్లి రవి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, కార్యవర్గ సభ్యులు, టైం %డ%డై సెక్రటరీ ముస్కూరి నరసింహ,వ్యాపారవేత్త భోగ విష్ణు , గుండు ఉప్పలయ్య,కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు మంగళపల్లి శ్రీహరి,జన సమైక్య ప్రధాన కార్యదర్శి అటిపాముల మహేందర్,ఈపూరి విష్ణు, వడ్డేపల్లి విష్ణు, ఏలే శ్రీనివాస్, బోడ దయానంద్, మెరుగు శశికళ బింగి భాస్కర్ పాల్గొన్నారు.

## పెరిగిన శ్రీశైలం హుండీ ఆదాయం

శ్రీశైలం, జ్యోతిర్లింగ క్షేత్రం, అష్టాదశ శక్తిపీఠ క్షేత్రమైన శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి హుండీ ద్వారా ఆదాయం భారీగా సమకూరింది. ఆలయ హుండీలను గురువారం లెక్కించారు. చంద్రావతి కల్యాణ మండపంలో పటిష్టమైన భద్రత, నిఘా మధ్య ఆలయ అధికారులు సిబ్బందితోపాటు శివసేవకులు ఉభయ దేవాలయాలు, పరివార దేవాలయాల హుండీలను లెక్కించారు. గత 28 రోజులుగా స్వామి అమ్మవార్లకు భక్తులు చెల్లించిన మొక్కులు, కానుకలు నగదు రూపంలో రూ.2,58,56,737 ఆదాయంగా వచ్చినటు ఈవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అలాగే, 379 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు 8.80 కేజీల వెండి ఆభరణాలు సైతం లభించాయని పేర్కొన్నారు. వీటితో పాటు యూఎస్‌ఏ డాలర్లు 1093, కెనడా డాలర్లు 215, యూకే పౌండ్స్ 20, యూఏఈ ధీర్హామ్స్ 10, మలేషియా రింగేట్స్ 21, మాల్టీవ్స్ రుఫియాస్ 10, ఈరోస్ 10, సింగపూర్ డాలర్లు రెండు, మారిటియస్ 25 కరెన్సీ కరెన్సీని కానుకలుగా భక్తులు సమర్పించారని ఈవో వివరించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## ఆట



# ధోనీ వల్లే నా కెరీర్ నాశనమైంది!

### భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారి

**అక్షిత ప్రతినిధి :**

భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారి తన కెరీర్ ధోని వల్లే నాశనం అయిందని సంచనల ఆరోపణలు చేశాడు. 'ఇది జరిగి చాలా కాలం అయ్యింది. గడిచిపోయిన దాన్ని తిరిగి తవ్వకూడదని అనొచ్చు. కానీ నాకు ఇప్పటికీ, ఎప్పటికీ ఈ బాధ ఉంటుంది... టీమిండియా క్రికెటర్‌గా సరిగ్గా రాణించలేకపోయాననే లోటు, నన్ను జీవితాంతం వెంటాడుతూనే ఉంటుంది. దానికి నేనేం చేయలేను. ఇది జీవితం.. అన్నీ మరిచిపోయి ముందుకు వెళ్లాల్సిందే.. నేను నా ఆటో బయోగ్రఫీ రాస్తే అందులో కచ్చితంగా అన్నీ బయటపెడతాను. నేను ప్లేయర్‌గా మంచి ఫామ్‌లో ఉన్నప్పుడు, ఆడించకుండా కూర్చోబెట్టారు. అలా అవకాశం ఇవ్వకుండా నా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీసి, క్రికెటర్‌గా నన్ను ఎదగకుండా కుట్ర చేశారు..



వెస్టిండీస్‌పై సెంచరీ చేసిన తర్వాత మళ్లీ మరో మ్యాచ్ ఆడడానికి 6 నెలల సమయం పట్టింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, సురేష్ రైనా వంటి ప్లేయర్లు ఫెయిల్ అవుతున్నా కూడా వారికి వరుస అవకాశాలు దక్కాయి. సెంచరీ చేసిన తర్వాత 8 నెలల వరకూ నాకు ఎందుకు అవకాశం ఇవ్వలేదో ధోనీ ఇంతవరకూ సమాధానం చెప్పలేదు. నా క్రికెట్ కెరీర్ నాశనం అవ్వడానికి ధోనీయే కారణం.. ఆ ఫ్రస్టేషన్ నాలో ఎప్పటికీ పోదు.. ' అంటూ కామెంట్ చేశాడు భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారి... 2008లో అంతర్జాతీయ ఆరంగ్రేటం చేసిన మనోజ్ తివారి, మొదటి మ్యాచ్‌లో 2 పరుగులు చేసి బ్రెట్ లీ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. మొదటి 5 మ్యాచుల్లో తక్కువ స్కోర్లకే అవుటైన మనోజ్ తివారి, 2011 డిసెంబర్‌లో జరిగిన వన్డే మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై సెంచరీ బాదాడు. 104 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచిన మనోజ్ తివారి, మళ్లీ మ్యాచ్ ఆడేందుకు 2012 జూలై వరకూ వెయిట్ చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత 6 మ్యాచులు ఆడినా ఓ హాఫ్ సెంచరీ మినహా పెద్దగా పర్ఫామెన్స్ చూపించకపోవడంతో మళ్లీ టీమిండియా నుంచి పిలుపు దక్కించుకోలేకపోయాడు మనోజ్ తివారి.. మొత్తంగా తన కెరీర్‌లో 12 వన్డేలు, 3 టీ20 మ్యాచులు ఆడిన మనోజ్ తివారి, వన్డేల్లో ఓ సెంచరీ, ఓ హాఫ్ సెంచరీతో పాటు 5 వికెట్లు కూడా తీశాడు. 119 ఫస్ట్ క్లాస్ మ్యాచుల్లో 51.78 సగటుతో 27 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలతో 8752 పరుగులు చేసిన మనోజ్ తివారి, 163 లిస్టు ఏ మ్యాచుల్లో 5466 పరుగులు చేశాడు.

# వాషింగ్టన్ సుందర్ ఆట తీరుతోనే సమాధానం చెప్పాడు

**అక్షిత ప్రతినిధి :**

తొలి టెస్ట్ ను టీమిండియా కోల్పోయింది. బెంగళూరు వేదికగా జరిగిన ఆ టెస్టులో భారత్ 8 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ ఓటమి నేపథ్యంలో టీమిండియా పూణేలో జరుగుతున్న రెండో టెస్టుకు పకడ్బందీగా బరిలోకి దిగింది. రాహుల్, కులదీప్ యాదవ్, సిరాజ్ కు విశ్రాంతి ఇచ్చింది. వారి స్థానంలో వాషింగ్టన్ సుందర్, గిల్, ఆకాష్ దీప్ కు స్థానం కల్పించింది. ఇందులో గిల్, ఆకాష్ దీప్ విషయంలో పెద్దగా విమర్శలు రాలేదు. వాషింగ్టన్ సుందర్ ను జట్టులోకి తీసుకోవడం పట్ల చాలామంది నొసలు చిట్లించారు. అసలు అతడికి అవకాశం ఎందుకు ఇచ్చారంటూ సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేశారు. అతడు పెద్దగా ఆడటం లేదని.. అతడి స్థానంలో ఇంకెవరికైనా అవకాశం కల్పించి ఉంటే బాగుండేదని వ్యాఖ్యానించారు. అయితే ఇలాంటి విమర్శకులందరికీ వాషింగ్టన్ సుందర్ తన ఆట తీరుతోనే సమాధానం చెప్పాడు. స్పిన్ కు సహకరిస్తున్న పూణే మైదానంపై బంతిని గింగిరాలు తిప్పాడు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 7 వికెట్లు పడగొట్టాడు. దీంతో తాను ఇలాంటి బౌలర్ నో.. తనను ఎందుకు ఎంపిక చేశారో విమర్శకులందరికీ అదిరిపోయే సమాధానం చెప్పాడు. న్యూజిలాండ్ జట్టు ఒకానొక దశలో 58 ఓవర్లకు 197/3 వద్ద పటిష్టమైన స్థితిలో నిలిచింది. ఆ సమయంలో రచిన్ రవీంద్ర (65), దారిల్ మిచెల్ (18) క్రీజ్ లో ఉన్నారు. 59 వ ఓవర్ లో బౌలింగ్ కు వచ్చిన వాషింగ్టన్ సుందర్.. తొలి బంతికే రచిన్ ను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత బ్లండెల్ ( 3) ను కూడా క్లీన్ బౌల్డ్ చేశాడు. మిచెల్ ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. సాంట్నర్(33), సౌతి(5), ఆజాజి పటేల్(4) ను కూడా క్లీన్ బౌల్డ్ చేసి న్యూజిలాండ్ ఆట కట్టించాడు. మధ్యలో సాంట్నర్ కనుక 33 పరుగులు చేయకపోయి ఉంటే న్యూజిలాండ్ మరింత తక్కువ స్కోరుకే ఆల్ అవుట్ అయి ఉండేది. దాదాపు 45 నెలల విరామం తర్వాత జట్టులోకి వచ్చిన సుందర్.. అద్భుతమైన ప్రదర్శన చేశాడు. అక్షర్ పటేల్ ఉండగా.. వాషింగ్టన్ సుందర్ ఎందుకు? అని ప్రశ్నించిన వారందరికీ తన బౌలింగ్ తోనే సమాధానం చెప్పాడు . రవీంద్ర జడేజా, బుమ్రా వంటి బౌలర్లు వికెట్లు తీయలేక ఇబ్బంది పడుతున్నచోట.. ఏకంగా 7 వికెట్లు సాధించి తన పునరాగమనాన్ని ఘనంగా చాటాడు వాషింగ్టన్ సుందర్..

# బౌలింగ్‌లో సత్తా చాటిన టీమిండియా

### రెండో టెస్ట్‌లో టీమిండియా ఆధిపత్యం

### న్యూజిలాండ్ 259 ఆలౌట్.. భారత్ 16/1

**అక్షిత ప్రతినిధి :**

న్యూజిలాండ్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా ఆధిపత్యం చెలాయిస్తోంది. గురువారం పుణె వేదికగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో ముందుగా బౌలింగ్‌లో సత్తా చాటిన టీమిండియా.. అనంతరం ఆచితూచి బ్యాటింగ్ చేసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 11 ఓవర్లలో వికెట్ నష్టానికి 16 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(0) డకౌటవ్వగా.. యశస్వి జైస్వాల్(6 బ్యాటింగ్), శుభ్‌మన్ గిల్(10 బ్యాటింగ్) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు. న్యూజిలాండ్ బౌలర్లలో టీమ్ సౌథీ ఓ వికెట్ తీసాడు. అంతకుముందు న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 79.1 ఓవర్లలో 259 పరుగులకు ఆలౌటైంది. డెవాన్ కాన్వే(141 బంతుల్లో 11 ఫోర్లతో 76), రచిన్ రవీంద్ర(105 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 65) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మిచెల్ సాంట్నర్(51 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 33) పర్వాలేదనిపించాడు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్(7/59), రవిచంద్రన్ అశ్విన్(3/64) కివీస్ పతనాన్ని శాసించారు. 147 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే ఇన్నింగ్స్ ఆఫ్ స్పిన్నర్లే 10 వికెట్లు తీయడం ఇదే తొలిసారి. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌ను ఓపెనర్లు టామ్ లాథమ్(15), డెవాన్ కాన్వే నిదానంగా నడిపించారు. భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచిన ఈ జోడీని అశ్విన్ విడదీసాడు. తన తొలి ఓవర్‌లోనే టామ్ లాథమ్(15) వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. క్రీజులోకి వచ్చిన విల్ యంగ్ కూడా జిడ్డు బ్యాటింగ్‌తో కాన్వేకు అండగా నిలిచాడు. అతన్ని అశ్విన్ కీపర్ క్యాచ్‌గా బోల్తా కొట్టించాడు. ఈ వికెట్ విషయంలో ముందుగా అంపైర్ నాటౌట్ ఇచ్చాడు. కానీ షార్ట్ లెగ్‌లో ఫీల్డింగ్ చేసిన సర్ఫరాజ్ ఖాన్.. రోహిత్ శర్మతో పట్టుబట్టి రివ్యూ తీసుకున్నాడు. రిప్లేలో బంతి బ్యాట్‌కు తాకినట్లు తేలడంతో విల్ యంగ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. క్రీజులోకి రచిన్ రవీంద్ర రాగా.. న్యూజిలాండ్ 92/2 లంచ్‌బ్రేక్‌కు వెళ్లింది. సెకండ్ సెషన్‌లో డెవాన్ కాన్వే 109 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రచిన్‌తో కలిసి ఆచితూచి ఆడిన అతను సెంచరీ దిశగా మారాడు. క్రీజులోప్రమాదకరంగా మారిన ఈ జోడీని అశ్విన్ విడదీసాడు. కాన్వేను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 62 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాన్వే ఔటైనా.. టామ్ బ్లండెల్‌తో కలిసి డారిల్ మిచెల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. 83 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 59 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని వాషింగ్టన్ సుందర్ విడదీసాడు. స్టన్నింగ్ డెలివరీతో రచిన్ రవీంద్రను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఈ వికెట్ న్యూజిలాండ్ పతనాన్ని శాసించింది. టామ్ బ్లండెల్‌ను కూడా ఇదే తరహాలో సుందర్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో న్యూజిలాండ్ 201/5 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. చివరి సెషన్‌లోనూ వాషింగ్టన్ సుందర్ చెలరేగాడు. డారిల్ మిచెల్(18), టామ్ బ్లండెల్(3), గ్లేన్ ఫిలిప్స్(9), మిచెల్ సాంట్నర్(33), టీమ్ సౌథీ, ఆజామ్ పటేల్‌లను పెవిలియన్ చేర్చి న్యూజిలాండ్‌ను తక్కవ స్కోర్‌కే పరిమితం చేశాడు. కాగా వాషింగ్టన్ సుందర్ వికెట్ల వేటను ప్రారంభించాడు.

# రూటు మార్చిన ఐటీ.. వారికంటే జూనియర్లే బెటరంటున్న కంపెనీలు!

### పొదుపు మంత్రం జపిస్తున్న కంపెనీలు

### వేతన భారం దించే దిశగా అడుగులు

### తగ్గుతున్న మధ్య, ఉన్నతస్థాయి ఉద్యోగులు

### జూనియర్లకు దక్కుతున్న పెద్దపీట

**న్యూఢిల్లీ,**

దేశీయ ఐటీ రంగ సంస్థలు రూటు మార్చాయి. ఇన్నాళ్లూ మధ్య, ఉన్నతస్థాయి ఉద్యోగుల నియామకాలపై దృష్టి సారించిన కంపెనీలు.. ఇప్పుడు జూనియర్లకు పెద్దపీట వేస్తున్నాయి. మిడ్, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల స్థానంలో కొత్తవారిని తీసుకొస్తున్నాయి. అనుభవం ఉన్నవారిని ఎక్కువ జీతాలిచ్చి పెట్టుకోవడం కంటే.. ఫ్రెషర్లను తీసుకొని, వారిలో నైపుణ్యం పెంచేందుకు ఖర్చు పెట్టడమే లాభసాటి అని మెజారిటీ కంపెనీలు భావిస్తున్నాయి మరి. ఉద్యోగులపై పెట్టే వ్యయంలో నైపుణ్యాభివృద్ధికి చేసే ఖర్చు 5–7 శాతంగానే ఉంటున్నది. దీంతో తక్కువ జీతాల్లో జూనియర్ల నియామకాలే ఉత్తమం అన్న భావన యాజమాన్యాల్లో పెరిగిపోతున్నది.

### ట్రెండ్‌కు భిన్నంగా..

గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ), దేశంలోని బహుళజాతి ఐటీ కంపెనీలు ఆకర్షణీయ వేతనాలతో ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాయి. అయినప్పటికీ స్థానిక ఐటీ సంస్థలు మాత్రం పొదుపు మంత్రాన్నే జపిస్తుండటం ఇప్పుడు జాబ్ మార్కెట్‌లో మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. కాగా, భారతీయ ఐటీ సేవల కంపెనీల ఆదాయాల్లో ఎక్కువ మొత్తం పోతున్నది ఉద్యోగుల జీతాలకే. ఈ క్రమంలోనే వేతన భారాన్ని తగ్గిస్తే సంస్థ లాభాలు పెరుగుతాయన్న ఆలోచనతో జూనియర్ల వైపు చూస్తున్నాయిప్పుడు చాలా కంపెనీలు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికి గాను ఇటీవల ప్రకటించిన ఆర్థిక ఫలితాలనుబట్టి ఉద్యోగుల జీతాల ఖర్చును ఇప్పటికే ప్రధాన సంస్థలు తగ్గించేసుకున్నాయి. టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఇందుకు నిదర్శనం.

### ముమ్ముందు ఇబ్బందే..

కంపెనీల వైఖరి.. ప్రస్తుతం దేశీయ ఐటీ రంగంలో నెలకొన్న మందగమనాన్ని సూచిస్తున్నట్టు నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ క్రమంలోనే ముమ్ముందూ ఐటీ రంగంలో పెద్దగా ఉద్యోగ నియామకాలు ఉండకపోవచ్చని, ఉన్నా.. అరకొర జీతాలకు ఫ్రెషర్లనే తీసుకుంటారని వారు చెప్తున్నారు. నిజానికి భారతీయ ఐటీ కంపెనీలకు అతిపెద్ద మార్కెట్ అమెరికానే. అగ్రరాజ్యంలో అంతా బాగుంటేనే కొత్త కొలువులకు వీలుంటుంది. అయితే అమెరికా ఎన్నికలు, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, ఐరోపా దేశాల్లో క్రిస్మస్, న్యూఇయర్ హాలీడే వాతావరణంతోనూ మార్కెట్ స్తబ్ధత చోటుచేసుకున్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితులు చక్కబడితే నియామకాల్లో జోరు పెరుగుతుందన్న అంచనాలూ ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్–జూన్‌తో పోల్చితే జూలై–సెప్టెంబర్‌లో హెచ్‌సీఎల్ రెవిన్యూలో 57.2 శాతానికి తగ్గిన వేజ్ బిల్లు. అంతకుముందు 58.5 శాతం. టీసీఎస్‌లోనూ 58.2 శాతం నుంచి 57 శాతానికి తగ్గుదల. ఇన్ఫోసిస్‌లో కూడా 52.6 శాతానికి దిగిన వైనం. విప్రోలో మాత్రం వేతన బిల్లు స్వల్పంగా పెరిగి రెవిన్యూలో 60.2 శాతం నుంచి 60.4 శాతానికి చేరింది. ఈ జూలై–సెప్టెంబర్‌లో టీసీఎస్‌లోకి 5,726 మంది, ఇన్ఫోసిస్‌లోకి 2,456 మంది . హెచ్‌సీఎల్‌లో 780 మంది, విప్రోలో 502 ఉద్యోగులు తగ్గుదల. ఐటీ సంస్థల్లో ఉద్యోగుల నిష్క్రమణకు సూచికగా ఉండే అట్రిషన్ రేటు ఈ జూలై–సెప్టెంబర్‌కుగాను హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్‌ల్లో 12.9 శాతంగా నమోదు. ఇన్ఫోసిస్‌లో 12.7 శాతం, విప్రోలో 14.5 శాతం. 10 ఏండ్ల అనుభవం ఉన్న సీనియర్ ఉద్యోగుల స్థానంలో 3–5 ఏండ్ల అనుభవం కలిగిన ఇద్దరు, ముగ్గురు జూనియర్ ఉద్యోగులను నియమించుకొనేందుకే ఇప్పుడు ఐటీ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఆ ఒక్కరికిచ్చే జీతం కంటే ఈ ఇద్దరు, ముగ్గురికిచ్చేదే తక్కువగా ఉంటున్నది. దీనివల్ల వేతన భారం కంపెనీలపై తగ్గుతున్నది. మొత్తంగా చూసినైట్టెతే నియామకాల ప్రక్రియ నెమ్మదించింది. దేశీయ ఐటీ రంగంపై అమెరికా ఎన్నికల ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది.
–నీతీ శర్మ, టీమ్‌లీజ్ డిజిటల్ సీఈవో

రాబోయే త్రైమాసికాల్లోనూ దేశీయ ఐటీ రంగంలో నియామకాలు అంతంతమాత్రంగానే ఉండొచ్చు. జీతాల పెంపు, పదోన్నతులు, ప్రోత్సాహకాలు.. ఐటీ కంపెనీల ఆదాయానికి గండి కొడుతున్నాయి. ఇక అట్రిషన్ రేటు పెరగడం వెనుక జీసీసీల నుంచి ఐటీ ఉద్యోగులకు పెరుగుతున్న డిమాండ్, వెళ్లిపోతున్న ఉద్యోగులను ఆపేందుకు ఐటీ సంస్థలు పెద్దగా ప్రయత్నించకపోవడం కారణాలుగా నిలుస్తున్నాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## బిజినెస్..

# 80 వేల పాయింట్ల దిగువకు సెన్సెక్స్

**ముంబై,**

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజూ కూడా పతనం చెందాయి. మదుపరులు ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గుచూపడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను తరలించుకుపోవడంతో ఒక దశలో 80 వేల పాయింట్లకు దిగువకు పడిపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ చివర్లో భారీ నష్టాలను తగ్గించుకోగలిగింది. వాహన, ఫార్మా, క్యాపిటల్ గూడ్స్ రంగాలకు చెందిన షేర్లలో క్రయవిక్రయాలు జోరుగా సాగడంతో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 138.74 పాయింట్లు నష్టపోయి 80,081.98 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 36.60 పాయింట్లు పతనం చెంది 24,435.50 వద్దకు జారుకున్నది. 30 షేర్ల ఇండెక్స్ సూచీల్లో 22 సూచీలు నష్టపోగా, కేవలం ఎనిమిది లాభాల్లో ముగిశాయి. వీటిలో మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, పవర్ గ్రిడ్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టీ, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్‌లు అత్యధికంగా నష్టపోయాయి. కానీ, బజాజ్ ఫైనాన్స మాత్రం 5 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు టెక్ మహీంద్రా, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, బజాజ్ ఫిన్‌సర్వ్‌లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే పవర్ 1.39 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.17 శాతం, ఇండస్ట్రీయల్స్, వాహన, యుటిలిటీ రంగాలకు చెందిన షేర్లు భారీగా నష్టపోయాయి. కానీ, ఐటీ, టెక్, టెలికం, ఆర్థిక రంగ షేర్లు లాభాల్లో ముగిశాయి.



# రైతన్న మేలుకోరే కాంగ్రెస్ ప్రభుత్వం...!

## నారాయణపురంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం...!!

## వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం, నారాయణపురం. ..గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో... మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇది రైతన్న ప్రభుత్వం అని అన్నారు. ఎన్నికల హామీలలో చెప్పిన విధంగా రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. రుణమాఫీ కాని వారికి రానున్న రోజుల్లో రుణమాఫీ అవుతుందని తెలిపారు. 6 గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీతో... 500 కే గ్యాస్ ,ఆరోగ్య భీమా , 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు అందించి ప్రతి పేదవారికి పథకాలు చేరే విధంగా కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఏ గ్రేడ్ వడ్లకు 2320 బి గ్రేడ్ వడ్లకు 2300, సన్న రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ తో 2800 మద్దతు ధర ఇస్తుందని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద వడ్లు విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, ఐకెపి సెంటర్ నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డికి గాదరి కిషోర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

## మండలకాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి

## తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని త్యాగం చేసి నల్లగొండ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర రోడ్డు,భవనాలు సినిమాటోగ్రాఫి మంత్రికోమటి రెడ్డి వెంకటరెడ్డిపై తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నమని కోశోర్ వెంటనే బేషరతుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్షమాపణ చెప్పాలని మాడ్గుల పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు లు డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా వేరువేరుగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి ప్రజలు బుద్ధిచెప్పి చిత్తుగా ఓడించి ఇంటికి పంపించినప్పటికి కిషోర్ కు బుద్ధిరాలేదన్నారు. అన్ పార్లమెంటరీ భాషలో మాట్లాడుతూ పిచ్చిపట్టిన వాడిల మంత్రి కోమటిరెడ్డి పై అర్ధరహితమైన ఆరోపణలు చేసి మొట్టుకోవడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ముమ్మందు అలాగే మాట్లాడితే కోమటిరెడ్డి అభిమానులు గాదరి కిషోర్ ను తుంగతుర్తి నియోజకవర్గంలో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడ తిరగనివ్వమని హెచ్చరించారు. కిషోర్ కుమార్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీలోకి నాగిరెడ్డిపల్లి పలు పార్టీ నాయకులు, చేరికలు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామం నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇరుగు ప్రకాష్, శ్రీరాముల కిషన్,అరుణ్ , బాబు ,రణధీర్ పార్టీలో చేరి అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని , రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, జిల్లెల దయాకర్ రెడ్డి, కుక్కల రాములు, భాస్కర్ రెడ్డి ,మల్లేశం, గంగం నరసింహారెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, యువ నాయకుడు ఎద్దు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన దొమ్మాట సాయిలు కుటుంబానికి పోతుల రాములు యాదవ్ ఆర్థిక సహాయంగా 5000 వేల రూపాయలు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు అడగకుండానే ఆర్థిక సహాయం అందించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు, కోక్కల కొండ బాబు ,బుడిగే రామచంద్రం, వస్పరి నర్సింలు ,కోక్కల కొండ లింగయ్య, నీల పాపయ్య ,మంత్రి సిద్ధులు, బిక్షపతి దొమ్మాట వెంకటేష్ ,శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

# ఐడిఎఫ్సి బ్యాంక్ రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం లో ఐడిఎఫ్సి ఫస్ట్ భారత్ లిమిటెడ్ వారు మహిళా సాధికారత కార్యక్రమం మంచికంటి భవన్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ చిన్నప మరియు ఇండో కేర్ హాస్పిటల్ డాక్టర్ ఫయాజ్ షేక్ అడ్వకేట్ భానుచందర్ అధ్యాపకులు కోడిరెక్క ఉమాశంకర్ పాల్గొని ప్రసంగించారు. ఎస్ఐ చినప్ప మాట్లాడుతూ చిరు వ్యాపారులకు బ్యాంక్ వారు ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా ఎదగాలని కుటుంబ పోషణలో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అన్నారు.ఐడిఎఫ్సి ఫస్ట్ భారత్ రీజనల్ మేనేజర్ ఎన్ నిర్మల మాట్లాడుతూ మహిళా సాధికారత మహిళా ఆర్థిక వృద్ధి తదితర అంశాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ రీజినల్ మేనేజర్ చంద్రశేఖర్ కాంతరాజు హెచ్ఆర్ చందనా ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ భరత్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ భాస్కర్ రాజ్ కుమార్ నాగ చారి విజయ్ సువర్ణ సిసిందర్ తరుణ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్షిత.ఎఫెక్ట్...

# దుండిగల్ మున్సిపల్ భారీ ఆదాయానికి గండి



అక్షిత

22 Oct 2024 - Page 6

www.aakshitha.com

దుండిగల్‌లో మున్సిపల్‌కు భారీగా ఆదాయానికి గండి..

అనే శీర్షికతో అక్షిత జాతీయ దినపత్రికలోప్రచురితమైంది..

## ఎట్టకేలకు స్పందించిన మున్సిపల్ అధికారులు..

## దుండిగల్ కల్లు కాంపౌండ్ వద్ద దుండిగల్ మున్సిపల్ స్థలం బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు..

## మున్సిపల్ ఆక్ట్ అమలు చేస్తామని స్పష్టం చేసిన కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ రావు..




**మేడ్చల్ అక్టోబర్ 24 అక్షిత బ్యూరో :**



దుండిగల్ మున్సిపాలిటీ స్థలంలో యదేచ్ఛగా కళ్ళు కాంపౌండ్ వ్యాపారం నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్న కళ్ళు కాంపౌండ్ వద్ద దుండిగల్ మున్సిపల్ అధికారులు మున్సిపాలిటీ బోర్డు ఏర్పాటు చేశారు. ఇకనుండి మున్సిపల్ చట్ట ప్రకారం అద్దె వసూల్ చేస్తామని కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణరావు స్పష్టం చేశారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం. .దుండిగల్ పురపాలక పరిది దుండిగల్ గ్రామం లో గ్రామపంచాయతీ హయాం నుండి గ్రామపంచాయతీ ఆధీనంలో ఉన్న స్థలంలో స్థానికులు కళ్ళు కాంపౌండ్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. పంచాయతీరాజ్ అధికారులు ఈ స్థలాన్ని మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత 2020 లో మున్సిపల్ శాఖకు అప్పగించారు. అయినా గాని ఐదు సంవత్సరాలుగా ముగింపు కాబోతున్న మున్సిపల్ అధికారులు పట్టించకపోవడం తో కళ్ళు దుకాణం మున్సిపల్ స్థలం లో యధావిధిగా కొనసాగుతుంది. లక్షల రూపాయలకు సొసైటీని దక్కించుకుంటున్న నిర్వాహకులు మున్సిపల్ కు మాత్రం కేవలం 1500 రూపాయలు మాత్రమే నెలకు అద్దె చెల్లించడం విశేషం గ్రామ పంచాయతీ హయం నుండి మున్సిపాలిటీ వరకు ఒకే కిరాయి 1500 మాత్రమే చెల్లిస్తుండడం తో మున్సిపాలిటీ కి రావాల్సిన ఆదాయానికి భారీ గండి పడుతుంది. ఈ విషయం పై అక్షిత జాతీయ దిన పత్రికలో ఈ నెల 20వ తేదీన దుండిగల్ మున్సిపల్ కు భారీగా ఆదాయానికి గండి అనే శీర్షిక ప్రచురితమైనది. దీంతో స్పందించిన మున్సిపల్ శాఖ రెవిన్యూ అధికారిని సునంద, టాక్స్ ఇన్స్పెక్టర్ మాధవి రెడ్డి సుజాత మంజుల నిర్మల బిల్ కలెక్టర్లతో కలిసి కళ్ళు కాంపౌండ్ ను 21వ తేదీన సందర్శించారు. అక్కడ అధికారులు విస్మయం చెందే విధంగా షెడ్డు ఏర్పాటు చేసి దుకాణం నిర్వహిస్తుండడంతో మున్సిపల్ టాక్స్ విధించేందుకు మున్సిపల్ అధికారులు కొలతలు తీసుకొని ఎస్ఎఫ్టి చొప్పున టాక్స్ వేసి మున్సిపల్ చట్టాన్ని అమలు చేసేందుకు సిద్ధం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.మున్సిపల్ స్థలంలో దిస్ ల్యాండ్ బిలాంగ్స్ అని దుండిగల్ మున్సిపాలిటీ అధికారులు బోర్డును ఏర్పాటు చేశామని కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ రావు తెలిపారు. అయితే ఈ స్థలంలో కళ్ళు కాంపౌండ్ కాకుండా వ్యాపారాలకు అద్దెకు ఇవ్వకుండా సామాన్య ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్కెట్ గాని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ గాని ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తే బాగుంటుందని దుండిగల్ ప్రజలు కోరుతున్నారు..

# డయేరియా వ్యాధితో పత్రికా విలేకరి మృతి

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**



సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో గత 22రోజులుగా డయేరియా బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది . చింతలపాలెం గ్రామానికి చెందినటువంటి గొంగారెడ్డి శేసి రెడ్డి వయస్సు 42 . మన ప్రగతి పత్రిక విలేఖరి . రెండు రోజులుగా వాంతులు విరోచనాలు, జ్వరం అధికం కావడంతో గ్రామంలో సరైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో సూర్యాపేట ఆసుపత్రిలో జాయిన్ కావడం జరిగింది . రక్త కణాలు పూర్తిగా పడిపోవడంతో మృతి చెందడం జరిగింది . చనిపోయిన వ్యక్తికి భార్య ఒక బాబు (8 ) పాప (10) ఉన్నారు . ప్రభుత్వాధికారులు ఇప్పటికైనా స్పందించి ఎక్కడ ఎక్కడ నీరు కలుషితం జరిగినాయో ప్రజలకు వివరించి వాటిని వాడకుండా ప్రత్యామ్నాయం చూడాలని అధికారులను ప్రాధేయ పడుతున్నారు . ప్రభుత్వ మెడికల్ క్యాంపులలో ఏఎన్ఎం , ఆశ వర్కర్ల సహాయంతోనే సెలైన్ బాటిల్ ఇంజక్షన్లు వేస్తున్నారని డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండటం లేదని స్పెషల్ డాక్టర్లు కేటాయించి గ్రామ ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చూడాలని డయేరియా తో గ్రామంలో వ్యక్తి చనిపోవడంతో భయాందోళనలో, మరి కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో ప్రజలు ఏం చేయాలో దిక్కుతోచక బాధలను అధికారుల ముందు మొరపెట్టుకుంటున్నారు .

# కొనుగోళ్ల కోసం సోయా రైతుల ఆందోళన

**ఆదిలాబాద్, అక్షిత బ్యూరో :**

:తేమ పేరిట సోయా పంటను కొనుగోలు చేయడం లేదని నిరసిస్తూ రైతులు ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో ధర్నా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద నిరసన తెలుపుతూ అంతర్రాష్ట్ర రహదారిపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ రాధిక మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్‌రెడ్డితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. బేల సబ్ మార్కెట్ యార్డులో కొనుగోళ్ల కోసం సొసైటీ అధికారులు బుధవారం నుంచి గ్రామాలవారీగా సోయా కొనుగోళ్ల కోసం షెడ్యూల్‌ను ప్రకటించారని తెలిపారు. దీంతో సోయా పంటను తీసుకొచ్చామని పేర్కొన్నారు. కానీ, మార్కెట్ యార్డులో సొసైటీ అధికారులు తేమ శాతం అధికంగా ఉండడంతో కొనుగోలుకు నిరాకరించారని మండిపడ్డారు. మార్క్‌ఫెడ్ అధికారులు భేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# ఏటిసి. కోర్సుల అడ్మిషన్లకు అక్టోబర్ 30 తుది గడువు

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి శ్రీజ

## -172 సీట్లకు గాను గురువారం నాటికి 53 సీట్లు ఖాళీ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు అక్టోబర్ 30 తుది గడువు అని ప్రవేశానికి ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరై 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. గురువారం నాటికి 172 సీట్లలో 119 సీట్లు భర్తీ కాగా 53 సీట్లు మాత్రమే ఖాళీ ఉన్నట్లు ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లాలోని ఏటిసి అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30 చివరి తేదీ అని తెలిపారు.10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏటిసీ కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు.జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్సులు రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్) అడ్వాన్సుడ్ సిఎన్సి మిషనింగ్ టెక్నీషియన్ మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో బోనఫైడ్ సర్టిఫికెట్ కుల ధృవీకరణ పత్రం ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# ప్రభాస్ బర్త్‌డే గిఫ్ట్

## రాజాసాబ్ స్పెషల్ మోషన్ పిక్చర్ విడుదల




ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్' మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా విడుదలకు సిద్ధం అవుతోంది. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా టీమ్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. స్పెషల్ వీడియోతో మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. అందులో ప్రభాస్ సింహాసనం మీద ఓ చేతిలో సిగార్‌తో రాజు లుక్‌లో కనిపించి అభిమానుల్లో జోష్ నింపారు. హారర్, కామెడీ నేపథ్యంతో ఈ సినిమా రూపొందుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్టు అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎంతోకాలంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ పుట్టినరోజు నుంచి తరచుగా అప్‌డేట్స్ ఉంటాయని ఇటీవల నిర్మాత చెప్పారు. అందరినీ రాజాసాబ్ ప్రపంచంలోకి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవల ప్రభాస్ లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేయగా అది క్షణాల్లో వైరలైంది. అందులో గళ్ల చొక్కా, కళ్లద్దాలు పెట్టుకుని స్టైల్‌గా నడుస్తూ కనిపించారు ప్రభాస్. ఆ అంచనాలకు తగ్గట్లే తాజాగా విడుదలైన వీడియో ఆకట్టుకుంటోంది. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం ఏచ్చే ఏడాది ఏప్రిల్ 10న విడుదల కానుంది.




# వరుస విజయాలతో అగ్రభాగాన ప్రభాస్

## బర్త్‌డే సందర్భంగా ప్రముఖుల విషెస్

ప్రస్తుతం దేశమంతా సగర్వంగా పేరు చెప్పకుంటున్న నటుడు మన రెబల్ స్టార్ ప్రభాస్. వరుసగా విజయవంతమైన చిత్రాలను చేస్తూ రోజురోజుకు తన స్థాయిని మరింతగా పెంచుకుంటూ పోతున్నాడు. అక్టోబర్ 23న ప్రభాస్ జన్మదినం సందర్భంగా ప్రంచవ్యాప్తంగా ఆయన అభిమానులు అంబరాన్నంటేలా బర్త్‌డే సెలబ్రేషన్స్ నిర్వహిస్తున్నారు. అదేవిధంగా సేవాగుణం, మానవత్వంలోనూ తనకు మరొకరు సాటి రాని విధంగా పేరు దక్కించుకుంటు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. బాహుబలి విజయంతో కెరీర్‌లో ఉన్నత స్థాయికి చేరుకున్న ప్రభాస్ దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటుడిగా ఎదిగాడు. హీరోగా అంతకముందు నుంచి ఉన్నప్పటికీ, ప్రభాస్‌ను స్టార్ చేసి ప్రపంచ స్థాయిలో నిలబెట్టింది బాహుబలి చిత్రం.అవడానికి టాలీవుడ్ నటుడు అయినా బాలీవుడ్ ఖాన్ లను మించిన క్రేజ్ ఇప్పుడతని సొంతం. గత పదేళ్ల కాలంలో ప్రభాస్ నేమ్ ఫేమ్ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతూ వస్తోంది. పాన్ ఇండియా వైడ్ నటుడిగా ఎంతో క్రేజ్ సంపాదించుకో వడంతో పాటు వ్యకిగతంగా ఆస్తుల విలువ కూడా బాగా పెరిగింది. లగర్జియస్ లైఫ్ స్టయిల్‌తో పాటు ఖరీదైన ఇళ్లు మరియు కార్ల వరకు, ప్రభాస్ నెట్ వర్త్ ఇప్పుడు టాక్ ఆఫ్ టాలీవుడ్‌గా మారడమే గాక ఫోర్బ్స్ ఇండియాసెలబ్రిటీల జాబితాలో ప్రభాస్ ప్లేస్ సంపాదించుకోవడం విశేషం.




# ఒకరోజు ముందే పుష్ప-2 విడుదలకు ప్లాన్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న 'పుష్ప 2 ది రూల్' సినిమాపై ఆకాశమే అవధి అన్నట్లుగా అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా కోసం ఎంతగానో వేచి చూస్తున్న వారందరికీ ఓ గుడ్ న్యూస్. తాజాగా అందుతోన్న సమాచారం ప్రకారం 'పుష్ప 2' చిత్రం ప్రకటించిన డేట్ కంటే ఒకరోజు ముందుగానే విడుదల కానుందని తెలుస్తోంది. డిసెంబర్ 5 రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లుగా సమాచారం. దీనికి సంబంధించి గురువారం నిర్మాతల నుంచి అధికారిక ప్రకటన రానుందని తెలుస్తోంది. గురువారం హైదరాబాద్‌లో 'పుష్ప 2 ది రూల్' మీడియా సమావేశం గ్రాండ్‌గా జరగబోతోంది. ఈ సమావేశంలో ఈ సినిమా విడుదలకు సంబంధించిన మేకర్స్ ఒక రోజు ముందుగానే అనే ప్రకటన చేయబోతున్నారనేది లేటేస్ట్ అప్డేట్. ఈ మీడియా సమావేశానికి మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్స్‌తో పాటు, హిందీ వెర్షన్‌ను విడుదల చేస్తున్న అనిల్ తడానీ, తమిళ్ వెర్షన్ రిలీజ్ చేస్తోన్న ఎజిఎస్ సంస్థ ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్స్ హాజరుకానున్నారనేది తాజా సమాచారం.

# నాకు ప్రేమించే సమయం లేదు

తనకు ఇతరులను ప్రేమించే సమయం లేదని, ఇప్పటి వరకు సినిమానే ప్రేమిస్తున్నానని హీరోయిన్ సునయన స్పష్టం చేసింది. 'రెజీనా' సినిమా తర్వాత 'రాకెట్ డ్రైవర్' సినిమాలో నటించిన సునైన ఆ చిత్ర ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొని తనకు ఎదురైన ఓ ప్రశ్నకు సునైనా ఘాటుగా సమాధానమిచ్చారు. 'నేను ఎల్లవేళలా సినిమాను మాత్రమే ప్రేమిస్తున్నానని, ఎవరిపైనా ప్రేమ లేదు. నాకు ఖాళీ దొరికిన సమయాల్లో వెబ్ సిస్‌లు చూడటం ఎంటర్‌టైన్మెంట్‌గా పెట్టుకున్నానని దీంతో అనేక విషయాలను నేర్చుకుంటున్నా' అని అన్నారు. కాగా, ఆమధ్య సునయన ఓ వేలుకు డైమండ్ రింగు పట్టుకుని 'లాక్' అనే క్యాప్షన్‌తో ఓ ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో సోషల్ మీడియాలో సునైన ఓ దుబాయ్ యూట ట్యూబర్‌ను పెళ్లి చేసుకోబోతుందంటూ విస్తృతంగా ప్రచారం జరిగింది. ఈ ప్రచారానికి సునైన ఫుల్‌స్టాప్ పెట్టారు. 2005లో కుమార్ వర్సెస్ కుమారి అనే తెలుగు సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ అచ్చ తెలుగు అందం ఆ తర్వాత ఇక్కడ రెండు,మూడు తెలుగు చిత్రాలు చేసిన సరైన గుర్తింపు దక్కక తమిళంలో పేరు తెచ్చుకుంది. ఆపై అడపదడపా తెలుగు సినిమాలు, వెబ్ సిరీస్‌లలో నటిస్తోంది. చివరగా తెలుగులో శ్రీ విష్ణు హీరోగా వచ్చిన రాజ రాజ చోర అనే తెలుగు చిత్రం, నాని మీట్ క్యూట్, చదరంగం వెబ్ సిరీస్‌లలోనూ నటించింది. రెండు నెలల క్రితం రెజీనా అనే తమిళ చిత్రం, ఇన్ స్పెక్టర్ రిషి సిరీస్‌లతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.



# పుష్ప-2లో శ్రద్ధకపూర్‌తో ఐటమ్ సాంగ్ ?

టాలీవుడ్ స్టార్ దర్శకుడు సుకుమార్ సినిమాలలో స్పెషల్ సాంగ్‌లు ఎంత ఫేమస్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తన మొదటి సినిమా ఆర్యలో మొదలైన ఈ సెంటిమెంట్ నాన్నకు ప్రేమతో సినిమాలో తప్ప ప్రతి సినిమాలో కొనసాగుతుంది. అ అంటే అమలాపురం, 36-24-36, రింగ రింగా, డియాలో డియాలా, జిగేల్ రాణి, లండన్ బాబు, ఊ అంటావా మావ.. సాంగ్‌లతో ప్రేక్షకులకు అలరించాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం పుష్ప ది రూల్ ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది. రష్మిక మందాన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో బాలీవుడ్ భామ శ్రద్ధ కపూర్ ఐటం సాంగ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. ఇటీవలే స్త్రీ 2 సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుంది ఈ భామ. అయితే పుష్పకి ఉన్న క్రేజ్‌కి శ్రద్ధ కపూర్ అయితేనే సరిగ్గా సరిపోతుందని అందుకనే స్త్రీ భామను ఇందులో తీసుకుబోతున్నట్లు సమాచారం.



## నాగయ్య కుటుంబానికి నివాళులు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రెస్ ఫోటోగ్రాఫర్ పి.నాగయ్య పార్థివ దేహానికి నివాళులు పలువురు అర్పించారు, రూ.2.26 లక్షలు అందించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష రూపాయల మేర సహాయమందించారు.ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీ. అర్జున్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తనయుడు సిద్ధార్థ రూ.25వెలు, రూరల్ ఎస్ఐ లోకేష్ రూ.5వేలు, జర్నలిస్టులు, ఇతరులు 101 మంది లక్ష రూపాయల మేర ఆర్థిక సహాయమందించారు. మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డీ, జూలకంటి రంగారెడ్డి, జర్నలిస్టులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతాం.. పిఆర్పి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతాం అని ప్రజలకు హాని కలిగించే పరిశ్రమల స్థాపనకు గ్రామాల కు అండగా నిలబడి పోరాడుతామని రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి అన్నారు. గురువారం జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 23వ జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కు మూడుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎంపీగా పోటీ చేసిన తనను నిర్బంధించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. అండగా నిలబడే వారిని ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించి అడ్డుకునే వారిని నిర్బంధించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు.నిన్నటి రాష్ట్ర ప్రభుత్వ ధమరకాండ పబ్లిక్ హియరింగ్ నిర్వహణ చూస్తుంటే ఆదానికి రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయినందున ప్రజల మెడ పైన అంబుజా సిమెంట్ కత్తి నేటికీ వేలాడుతూనే ఉంది. ఆ ప్రమాదం తీరిపోలేదు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కాకుండా శీగ్రగతిన పోరాడేందుకు సిద్ధం కావాలి.సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పి అర్ పి ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్ గోపాల్ ప్రజాపతి, పిఆర్పిఎస్ రామన్నపేట మండలం అధ్యక్షుడు నన్నూరి శంకర్ రెడ్డి, కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ బొడ్డు శంకర్, రిటైర్డ్ ఎం.ఈ.ఓ. బొడ్డు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ శ్వేత

**చేర్యాల అక్టోబర్ 24 అక్షిత ప్రతినిధి:**



చేర్యాల మండలంలోని అర్జున్ పట్ల గ్రామంలో ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని చేర్యాల ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకట చారి అధ్యక్షతన ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320, సాధారణ రకం వడ్లకు రూ.2300తో పాటు సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ను ప్రభుత్వంకేటాయించిందన్నారు.ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, డైరెక్టర్ సింగపక కుమార్ బత్తి శ్రీనివాస్, మద్దూరు మండల్ ఎంపీడీవో రామ్మోహన్ రావు, గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సింగపాక బాలమ్మ, ఏపీఎం బాబురావు, సీసీ మహేందర్, నాయకులు తోళ్ల రాజేశ్వరి, సిద్దిపేట జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయలక్ష్మి , జనగామ జిల్లా మహిళా అధ్యక్షురాలు పిన్నింటి కావ్య రెడ్డి, చేర్యాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ, ఎంపిటిసి మాజీ కమలాకర్, కళ్యాణి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రామచంద్రం, కార్యదర్శి శ్రీశైలం, నాయకులు సింగపక బాబు, మరియు మనోజ్ వివో, అధ్యక్షురాలు తాళ్లపల్లి కనక లక్ష్మి, కార్యదర్శి దొంతుల సప్న, వివో ఏ సింగపక లక్ష్మి, మహిళా సంఘం లీడర్లు, సభ్యులు మరియు గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి సురేష్ గౌడ్ , సోషల్ మీడియా అర్జున్ పట్ల ఇన్చార్జి సనాది కుమార్, గ్రామ రైతులు, పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై కేబినేట్ సబ్ కమిటీ

**సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీని నియమించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షుడిగా, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా.. కె.కేశవరావు ప్రత్యేక ఆహ్వానితుడిగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. పెండింగ్ డీఏలపై శుక్రవారం సాయంత్రంలోగా నిర్ణయం ప్రకటించ నున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘంగా చర్చలు జరిపారు. దీపావళి తర్వాత శాఖల వారీగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై చర్చిస్తుందని సీఎం తెలిపారు. జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికపై కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు.

# అందరికి అభివృద్ధి ఫలాలు





## గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**



అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందేందుకు, తద్వారా మెరుగైన జీవితాలను అందించేందుకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు .గురువారం అయన సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన గవర్నర్ కు ముందుగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అధికారులు ఘన స్వాగతం పలికారు.ముందుగా రాష్ట్ర గవర్నర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా అధికారులు, ప్రముఖులతో సమావేశ మందిరంలో ముఖాముఖి సమావేశం అయ్యారు.ముందుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూర్యాపేట జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు తెలియజేశారు.అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 475 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకించి సూర్యాపేట లాంటి జిల్లాలోని ప్రజలను దారిద్రరేఖ నుండి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.సూర్యపేట జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు బాగున్నాయని, భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారత పై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు వారు తయారు చేసిన చేతి వృత్తుల ప్రదర్శనలో గుర్తించానని చెప్పారు. అలాగే స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళలను సమాజానికి తెలియజేయాలని అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తిగా పొంది అభివృద్ధి చెందుతారని అన్నారు . మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని, సమాజంలో ఉన్న చివరి మనిషి వరకు అభివృద్ధి ఫలాలు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు.సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 96.91% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యతోపాటు, చిన్న చిన్న చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, చిన్న చిన్న పరికరాల వంటివి తెలియజేస్తే వారు ఇంకా విజ్ఞానవంతులు కావడానికి అవకాశం ఉందని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ద్వారా వారు ఎక్కువ జ్ఞానాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని ఆయన చెప్పారు.రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తక్కువ వ్యవదిలోనే దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ,తలసరి ఆదాయంలో సైతం ముందున్న రాష్ట్రంగా ముందుకు వెళుతున్నదని ,ప్రత్యేకించి ఐటి, సాఫ్ట్ వేర్, ఫార్మా ,సైన్స్ రంగాలలో తెలంగాణ దేశంలోనే కాకుండా, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదని, వ్యవసాయంలో సైతం ముందుందని ,28 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను వ్యవసాయానికి కేటించడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఆరు లక్షల నూతన ఆయకట్టును సృష్టించి వచ్చే ఐదేళ్లలో 30 లక్షల ఎకరాల నూతన ఆయకట్టు కల్పించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వానికి అన్ని విషయాలలో చురుకైన సహకారం అందిస్తున్నదని, ఆహార భద్రతలో భాగంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యాన్ని అందజేస్తున్నామని, వారు మెరుగైన ఆహారాన్ని భుజించాలన్న ఉద్దేశంతో వచ్చే జనవరి నుండి సన్నబియ్యాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కు అదనంగా 500 రూపాయల బోనస్ ను సన్నధాన్యానికి ఇస్తున్నామని, దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఈ వానాకాలం 150 లక్షల మెట్ టన్నుల వరి ధాన్యం రాష్ట్రంలో పండించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా చేయాలని తమ లక్ష్యమని, రైతుల పండించిన ధాన్యం సేకరించేందుకు 20వేల కోట్ల రూపాయలను అడ్వాన్స్ గా ఉంచడం జరిగిందని, సూర్యాపేట జిల్లాలో నీటిపారుదల సౌకర్యం కింద ఆరు లక్షల 16 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతున్నదని, జిల్లాలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు రావాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. సూర్యాపేటకు సంస్కృతి, సంప్రదాయాల పరంగా, చరిత్రపరంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లాలోని ముఖ్యమైన దేవాలయాలు, మసీదులు, బౌద్ధ స్థలాలు, చర్చిలతోపాటు, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం ,విద్య, వ్యవసాయం, ఉద్యానం, సంక్షేమం ,నీటిపారుదల, విద్యుత్, పౌర సరఫరాలు, తదితర ముఖ్యమైన శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు వారి వారి రంగాలలో చేసిన కృషిని రాష్ట్ర గవర్నర్ తో పంచుకున్నారు.పేరిణి రాజ్ కుమార్ ,వాలీబాల్ ప్లేయర్ సుధాకర్ రెడ్డి, నేషనల్ కబడ్డీ ప్లేయర్ రవీందర్ రెడ్డి , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు గ్రహీత మధుసూదన్ రావు, విద్యారంగంలో కృషి చేసిన వెంకటేశ్వర్లు ,కాటుకూరి చంద్రారెడ్డి, తూము శ్రీనివాసరావు, వీర మహాదేవ్, ఉమారాణి పంచాయతీ కార్యదర్శి ,కొత్త భద్రయ్య చారి, షేక్ ముస్తఫా ,డాక్టర్ ఆనంద్, డాక్టర్ నందగోపాల్, అడ్వకేట్ శశిధర్, ప్రొగ్రెసివ్ ఫార్మర్ శేషు కుమార్, ఉత్తమ వ్యవసాయ జర్నలిస్టు ఎం గోపయ్య ,కవి పెద్దిరెడ్డి గణేష్ ,థియేటర్ ఆర్టిస్టు వేముల వెంకటేశ్వర్లు, షీలా అవలీల, కవి, ఉపాధ్యాయుడు, రచయిత జి. వెంకటేశ్వర్లు, సిమెంటు ఇండస్ట్రీ డివిఎస్సార్ రాఘవరావు, వేముల నాగరాజు ,కెమికల్ ఇంజనీర్ రమేష్ బాబు, సాగర్ సిమెంట్ రమణమూర్తి, అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు దివ్య భవాని, ఎడవల్లి అనిల్ కుమార్ తదితరులు మాట్లాడారు. కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్ ,జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, హుజూర్నగర్ మున్సిపల్ చైర్పర్సన్ గెల్లి అర్చన ,సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ,తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శాలువా, జ్ఞాపికతో సన్మానించారు.



## ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి..అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

వానకాలం ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన తన చాంబర్లో జిల్లా పౌరసరఫరాల అధికారులు, మార్కెటింగ్ ,డిఆర్డిఏ, సహకార, వ్యవసాయ శాఖ అధికారులతో ధాన్యం సేకరణ సమస్యలపై సమీక్షించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులను తగినంతగా ఉంచాలని, అలాగే ఇతర సౌకర్యాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అంతేకాక శుక్రవారం మధ్యాహ్నం లోగా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల గ్రేడింగ్ పూర్తి చేయాలని చెప్పారు .. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, జిల్లా సహకార శాఖ అధికారి, తదితరులు హాజరయ్యారు.



## నీటి ట్యాంకులకు స్థలం కేటాయించాలి

**5 ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం..కమీషనర్ యూసుఫ్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో రక్షిత మంచినీటి పథకం కోసం 5 నీటి నిల్వ ట్యాంకుల నిర్మాణానికి స్థలం కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ నల్లగొండ జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారని మున్సిపల్ డిఇఇ వెంకన్న సోషల్ మీడియాలో తెలిపారు. పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో 400 కిలో లీటర్ల ట్యాంకు కోసం 1,000 చదరపు గజాలు, ఎన్ఎస్పి క్యాంపు సమీపంలో గీతా మందిర్ వద్ద 500 కిలో లీటర్ల ట్యాంకుకు 1,000 చదరపు గజాలు, తాళ్ళగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 600 కిలో లీటర్ల టాంకుకు 1,000 చదరపు గజాలు, నండిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 650 కిలో లీటర్ల ట్యాంకుకు 1,000 చదరపు గజాలు, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 650 కిలో లీటర్ల ట్యాంకుకు 1,000 చదరపు గజాలు కేటాయించాలని లేఖలో పేర్కొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

# మహా ధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary
తెలంగాణ దిక్సూచి
శుక్రవారం, 25 అక్టోబర్ 2024
పేజీలు : 8

# ప్రతి రైతుకు పరిహారం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి, మాడుగులపల్లి మండలాల్లో అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులతో కలసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ రైతులతో కలసి నష్టపోయిన పంటలను పరిశీలించారు.



వార్త 2లో



## పట్టు రైతులకు నైపుణ్యత శిక్షణ ప్రారంభం

వార్త 8లో



## రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థులు

వార్త 8లో

## సమ్మేటివ్ పరీక్షల పరిశీలన

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్న సమ్మేటివ్ 1 పరీక్షలను గురువారం జిల్లా కామన్ పరీక్షల విభాగం సెక్రటరీ కొమ్ము శ్రీను, సెక్టోరల్ ఆఫీసర్ రామచంద్రయ్య పరిశీలించారు. మండలంలోని కేజీబీవీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాద్గారుపల్లి, పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల షాబునగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకాల్వాడ, చైతన్య టెక్నో స్కూల్, ఎస్వీ మోడల్ స్కూల్, ఎస్పిఆర్ స్కూళ్లను లను సందర్శించి పరిశీలించారు. పరీక్షల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఓంకార్‌కు నివాళులు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసనసభ్యులు, ఎంసిపిఐయు నిర్మాత, అమరజీవి మద్దికాయల ఓంకార్ 16 వ వర్ధంతి సభ ఎంసిపిఐయు నల్గొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ అధ్యక్షతన గురువారం మిర్యాలగూడలో జరిగింది. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దిరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ ఓంకార్ నీతి నిజాయితీ విలువలకు ఆదర్శాలకు త్యాగాలకు నిలువెత్తు రూపమన్నారు. ఓంకార్ ఆశయ సాధన కొరకు ఎంసిపిఐయు కార్యకర్తలు అంతా పోరాడాలన్నారు. సిద్ధాంతాలకు విలువలకు కిలోదకాలు ఇచ్చి స్వార్థపూరిత ఆలోచనలతో పేద, మధ్య తరగతి...మిగతా 2లో



## సోషల్ మీడియా సమావేశానికి కాంగ్రెస్ నేతలు

వార్త 8లో

# ప్రతి రైతుకు పరిహారం ..

## ఎమ్మెల్యే బిఎల్ఆర్




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి, మాడుగులపల్లి మండలాల్లో అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులతో కలసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ రైతులతో కలసి నష్టపోయిన పంటలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కు వీడియో కాల్ ద్వారా జరిగిన పంట నష్టాన్ని చూపించి నష్టపోయిన ప్రతీ రైతులు న్యాయం జరిగే విధంగా వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దని నష్టం జరిగిన ప్రతీ రైతుకి మేము అండగా ఉండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలుతీసుకుంటామన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నారంటే ఎక్కడిదాకా నైనా వెళ్ళడానికి మేము సిద్ధంగా ఉన్నామని రైతులకు ధైర్యం ఇచ్చారు. అలాగే నష్టపోయిన ప్రతీ ఒక్క రైతు వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు తెలియజేయాలని వారితో పాటు వచ్చిన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో సైబరాబాద్ సీపీ ఆకస్మిక తనిఖీ..



### సిబ్బంది పనితీరు పై ఆరా స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటిన సిపి.. ప్రజలకు సేవలు అందించడంలో ముందంజలో ఉండాలని సిబ్బందికి సూచన..

**మేడ్చల్ అక్టోబర్ 24 అక్షిత బ్యూరో :**

దుండిగల్ పోలీస్ స్టేషన్ లోసైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి గురువారం దుండిగల్ పీఎస్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పీఎస్ ను సందర్శించిన ఆయన రికార్డులను పరిశీలించి స్టేషన్ లో పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీఎస్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో రాజీలేదన్నారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. గంజాయి నివారణ, దొంగతనాల నివారణ ల పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఎప్పటికప్పుడు కేసులు చేదిస్తూ ముందుకు వెళు తున్నామని సిపి అవినాష్ మహంతి మీడియాతో తెలిపారు. ల్యాండ్ గ్రాబర్లపై నిగా ఏర్పాటు చేసి కబ్జాలు మానుకుంటే మంచిది లేకుంటే కటిన చర్యలు తీసుకుంటామని సి పి హెచ్చరించారు. సీసీ కెమెరాలను అవసరమన్నచోట విడుదలవారీగా ఏర్పాటు చేస్తున్నామని ప్రజలకు సురక్షితమైన భద్రతను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ కోటి రెడ్డి, అడిషనల్ డీసీపీ పురుషోత్తం, ఏసీపీ శ్రీనివాస రెడ్డి, దుండిగల్ సీఐ పి. సతీష్, ఎస్సైలు శంకర్ రాం మోహన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు...



# ఓంకార్‌కు నివాళులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలను నేటి పాలకులు దోసుకుంటున్నారని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఓట్లు సీట్లు అధికారం లక్ష్యంగా కాకుండా ప్రజాసమస్యలపై పోరాటాలే పరిష్కార మార్గమన్నారు. ఎర్రజెండా చేత పట్టుకొని మొక్కబోని దీక్షతో అనేక ఆటుపోట్లు నిర్బంధాలు ఎదురైన నిలబడి ముందుకు సాగిన గొప్ప నాయకుడు మద్దికాయల ఓంకార్ అన్నారు. కష్టజీవుల రాజ్యం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంసిపిఐయు కార్యకర్తలంతా ముందుకు సాగాలని అన్నారు. నవంబర్ 7న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎంసీపీఐయు ఆర్ఎంపిఐ జాతీయ కమిటీల ఆధ్వర్యంలో జరిగే సెమినార్ ను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా నాయకులు జ్యోతి భరత్ కిరణ్, చంద్రకళ, ఆశీర్వాదం, వీరయ్య, ఉప్పలమ్మ, మల్లేష్, రవి, హరీష్, ప్రశాంత్, మురళి, సైదమ్మ, కరుణ, సందీప్, అనసూర్య, ు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారిన బతుకులు మారలేదు.. వీరస్వామి గౌడ్,



**నర్సంపేట, అక్షిత ప్రతినిధి :**

గీతకార్మికుల హక్కులను కాపాడుకోవాలని సర్దార్ సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు పలుసం రాజేందర్ గౌడ్, ఆధ్వర్యంలో గురువారం నెక్కొండ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జక్కె వీరస్వామి గౌడ్, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పాల్గొని ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ. ప్రభుత్వాలు మారినా గీతకార్మికుల బతుకులు మారలేదని, సేఫ్టీ మోకులు ఇస్తున్న ప్రభుత్వం కంటితుడుపు చర్యగా లక్షల్లో గీతకార్మికులు ఉండగా వేలల్లో కేటాయించడం విచారకరం. ప్రభుత్వానికి చిత్తుద్ధి ఉంటే 250కోట్లు ఒకేసారి కేటాయిస్తే అందరికీ లబ్ధి చేకూరుతుందని, బీసీ కులగణన పారదర్శకంగా నిర్వహించి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సూర్తిగా బహుజనులందరు ఐక్యంగా పోరాడి రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గడ్డం. శ్రీనివాస్ గౌడ్, కొయ్యడి. ప్రశాంత్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు కక్కేర్ల. నాగయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు ఎలికట్టె. శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షుడు కల్లెపు. గణేష్ గౌడ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు కక్కర్ల. రాధిక, నాయకులు కారింగుల. సురేష్ గౌడ్, అంబాల. రాంగోపాల్ గౌడ్, రాజు, కుమార్, అనిల్ పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు

**సూర్యాపేట అక్షిత బ్యూరో**

అనునిత్యం మాతో కలసి పనిచేసి మానుండి అకస్మాత్తుగా దూరం కావడం చాలా బాధాకరమని సూర్యాపేట పట్టణానికి చెందిన చేపూరి పరిపూర్ణాచారి 51మరణం మాకు తీరనిలోటని సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని 32 వ వార్డు లోని మృతుని నివాసం వద్ద ఆర్థిక సాయం అందజేసిన అనంతరం అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ ఆయన మాట్లాడుతూ ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన చేపూరి పరిపూర్ణాచారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు, మెకానిక్ లు అందరూ కలసి ఒక లక్ష అరవై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు.

# పేదరికాన్ని జయించి.. మెడికల్ సీటు సాధించింది

## నిరుపేద కుటుంబంలో చదువుల ఆణిముత్యం
## - మొదటి ప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీటు
## - ఆర్థిక స్తోమత లేక ఆర్థిక సహాయం కోసం ఎదురు చూపు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

నిరుపేద కుటుంబంలో పుట్టి చదువు కోసం బయటికొచ్చిన ఆర్థికంగా లేక సహాయం కోసం చదువుల ఆణిముత్యం ఎదురు చూస్తుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన మహ్మద్ సానియా తండ్రి మహ్మద్ జాంగీర్ మొదటి ప్రయత్నంలోనే నీట్ ఎంట్రెన్స్ లో అర్హత సాధించి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీటు పొందిన గాని, కుటుంబం గ్రామంలో చిన్న కిరాణా షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తుండటంతో వారి ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో అడ్మిషన్ తీసుకుని జాయిన్ అవ్వడానికి ఆర్థిక స్తోమత లేదని ఎవరైనా దాతలు ముందుకొచ్చి ఆదుకుంటే వారిని ఒక డాక్టర్ గా చూడదం కల నెరవేరుతుందని వారి దల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# నేలకొండపల్లి బిజెపి పార్టీ సభ్యత నమోదు పై సమీక్ష సమావేశం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

బిజెపి నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వివిధ బూత్ లో పార్టీ సభ్యత్వం పై చర్చించారు. ఈ నెల 29 వరకు సభ్యత్వం టార్గెట్ పూర్తి చేయాలని జిల్లా సభ్యత్వం ఇంచార్జి గా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ మేకా సంతోష్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె కృష్ణారావు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మైనార్టీ మోర్చా స్టేట్ ఈసీ నెంబర్ షరీఫుద్దీన్ పిట్టల సూరిబాబు గెల్లా చక్రపాణి యాలిగేటి నరసింహారావు బాజా రామకృష్ణ ధారావత్ వీరు నాయక్ కందరబోయిన గోపి ఆర్ నాగరాజు పురాణం దివాకర్ గెల్లా సాయి కుమార్ కొండ హర్ష కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విరుద్ధంగా సస్పెన్షన్పై బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్‌కు ఫిర్యాదు.అకుల సతీష్..

**మేడ్చల్ అక్టోబర్ 24 అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ కార్పొరేషన్. పరిధిలో బిజెపి నాయకులు ఆకుల సతీష్ బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ధర్మారావుకి వరంగల్ లో హనుమకొండ కలిసి సస్పెన్షన్ పై వివరించడమే కాకుండా నేను పార్టీ సిద్ధాంతంతో గత నాలుగు సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి నిజాంపేట్ కార్పొరేషన్లో పనిచేస్తున్న నాపై కొందరు పార్టీలో వ్యక్తులు కక్షపూరితంగా%ద% పార్టీ రాజ్యాంగం విరుద్ధంగా ఆర్టికల్ 25 జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి %ద%ముగ్గురు గ్రామ కమిటీ అధ్యక్షులు అర్హత లేకున్నా ఎలాంటి నోటీసులు గాని, విచారణ జరపకుండా సస్పెన్షన్ చేయడంపై సవాల్ చేస్తూ గత నాలుగు సంవత్సరాలు నిజాంపేట్ కార్పొరేషన్ పార్టీ కార్యక్రమాలు సంబంధించిన పూర్తి ఆధారంతో %ద% కక్ష కట్టి కొందరు ప్రయోజనాల కోసం చేసిన వ్యక్తులపై ఫిర్యాదు చేయడం జరిగింది. రాష్ట్ర క్రమశిక్షణ చైర్మన్ ధర్మారావు ఫిర్యాదుని పరిశీలించి, రాష్ట్ర అధ్యక్షులు వారితో చర్చించి పార్టీ నియమ నిబంధన ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్



గత మూడు నెలల నుంచి నలుగురిని సస్పెండ్ చేయడం వల్ల పార్టీ నష్టపోవడం పై కూడా ఆలోచించాలని ఆకుల సతీష్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్ల జయశంకర్, అరుణ్ రావు, చందు, ముఖేష్, శ్యామ్ కుమార్ రెడ్డి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# రైతులు అధైర్యపడవద్దు అండగా ఉంటాం

## పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**వేములపల్లి అక్షితన్యూస్ :**

ప్రకృతివైపరీత్యాలతోఅన్నదాతలఆశలపైప్రతి ఏటా అకాల ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడుతుండా దంతో అష్టకష్టాలు పడినరైతాంగానికి కోలుకోలేని దెబ్బతగిలిందని, అధైర్యపడవద్దు పంట నష్టపోయిన ప్రతిరైతును ప్రభుత్వపరంగా అండగా ఉండి ఆదుకుంటామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ఆర్ అన్నారు.గురువారం వేములపల్లి, మాడ్గులపల్లి, మండలాల్లోని అమనగల్లు (తాళ్లగడ్డ) ఆగామోత్కూర్ చిరుమర్తి, పోరెడ్డి గూడెం పాములపహాడ్ గ్రామాలలో అకాల వర్షాల తో నష్టపోయిన పంట పొలాలనుస్థానికనాయకులు, సంబంధిత శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి లోపరిశీలించారు.



వర్షాలప్రభావంతోపంటనష్టపోయినరైతులనుమాట్లాడివివరాలుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపంట నష్ట వివరాలను పకడ్బందీగా సేకరించినష్టపోయిన ఏఒక్కరైతు కంట తడిపెట్టకుండా చూడాలని అయన అధికారులను ఆదేశించారు. ఆరుగాలం శ్రమించి పంటల సాగు చేసిన రైతులు కష్టాల్లో ఉన్నారని రైతుల కన్నీళ్లుతూడ్చడానికి ఎక్కడి దాకనైనా వెళ్లడానికి సిద్ధంగా ఉంటానని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్య క్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, తమ్మడబోయిన అర్జున్ పుట్టల కృపయ్య పిల్లల సందీప్ స్వామి, అధికారులు, బిఎల్ఆర్ బ్రదర్స్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని జెతురాం తండా కు చెందిన గుగులోత్ చందు నాయక్ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసిన వారి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు, అనంతరం మండల కేంద్రంలో అల్లాడి చంద్రమౌళి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొలను పల్లి గ్రామానికి చెందిన కాదబోయిన మల్లయ్య కొద్ది రోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల మైనారిటీ సేల్ అధ్యక్షులు అఫ్రోజ్ ఖాన్, మండల నాయకులు మచ్చ నిలయ్య, సరికొండ కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్, గబ్బెట బాబు గారే బిక్షపతి, ఉల్లంగుల యాదగిరి పీరాని మారాయ్య, కుంట రాజు, పాల్వంచ కోటేశ్వరరావు, వెంకన్న, నర్సింహా మూర్తి, చెగో%శీ%డా ప్రశాంత్, బిరెడ్డి ఎల్లా రేడ్డి, చిర్ర మల్లయ్య, మహేందర్, మునవత్ రవి, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుల డిమాండ్

**చేర్యాల అక్టోబర్ 24 అక్షిత ప్రతినిధి:**



ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేర్యాల ను రెవెన్యూ డివిజన్ గా రాష్ట ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని పాత బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు నిర్వహించిన కూడా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించకోకుండా ప్రభుత్వమే కోల్పోయింది. ఇప్పుడు అధికారంలో వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అసెంబ్లీ ఎన్నికల సమయంలో మఖ్యమంత్రి జనగామ సభలో చేర్యాలను అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో రెవెన్యూ డివిజన్ గా చేస్తామని హామీ ఇచ్చారు. పది నెలలైనా ప్రకటించకపోవడం సరికాదని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరు భరత్ కుమార్, డివిజన్ నాయకులు తాడూరు విక్రమ్ ప్రసాద్, రంజిత్ రాజు, శివ, ప్రశాంత్, ప్రవీణ్, భరత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయండి...! మల్యాల బాల్ నరసయ్య...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా కాకుండా రాజకీయంగా చేయడంలో మాలలకు అన్యాయం జరుగుతుందని, అందుకు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ చేపడుతున్న మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలని... జనగామ జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్ నర్సయ్య అన్నారు. గురువారం బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల మాల మహానాడు కన్వీనర్ తమ్మడి మహేందర్ తో కలిసి పాదయాత్ర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నేడు భద్రాచలం నుండి మాలకు జరుగుతున్నటువంటి అన్యాయం మీద ప్రచారం చేస్తూ హైదరాబాద్ వరకు 38 రోజులు 1000 కిలోమీటర్లు 16 జిల్లాలు 35 నియోజకవర్గాలు మీదుగా పాదయాత్ర జరుగుతుందని... చివరగా హైదరాబాదులో భారీ బహిరంగ సభతో ముగుస్తుందని తెలిపారు. అందుకు మాలలు, అంబేద్కర్ సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావి వర్గం అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు... ఈ కార్యక్రమంలో తమ్మడి శీను, సుద్దాల యాదగిరి, మల్యాల సురేష్, తమ్మడి శ్రీకాంత్, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి సర్వతో ముఖాభివృద్ధికి అన్నీ ప్రభుత్వశాఖల అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలి..ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గురువారం నాడు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన అన్ని విభాగల అధికారుల తో జరిగిన సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి , అడిషనల్ డీసీపీ జయరాం రెడ్డి , డీసీలు ముకుంద రెడ్డి, మోహన్ రెడ్డి, సురేష్ , సుల్తానా, జి.హెచ్.ఎం.సి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ పోలీస్, ట్రాఫిక్, అర్బన్ బయో డైవర్సిటీ, విద్యుత్, స్ట్రీట్ లైట్స్, ఇతర విభాగం అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించిన పి.ఎ.సి చైర్మన్ అరికెపూడి గాంధీ.అనంతరం ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజక వర్గంలో సర్వతో ముఖాభి వృద్ధికి అన్ని ప్రభుత్వశాఖల అధికారులు ,ఉద్యోగులు సమన్వయం తో కలిసి పనిచేసి అత్యధిక జనాభా కలిగిన నియోజక వర్గ ప్రజలకి మెరుగైన సౌకర్యాలు అందేలా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.




# ఎస్సీ బీసీ సంక్షేమ శాఖలలో వంట మనుషలకు శిక్షణ కార్యక్రమం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం (బి) ఖమ్మం నందు నిన్న ఖమ్మం జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మరియు వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ హాస్టల్స్ నందు పని చేస్తున్న వంట మనుషలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి గుడికందుల జ్యోతి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ విష్ణు వందన హాజరయ్యారు. ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ హాస్టల్స్ లో పనిచేసే వంట సిబ్బంది పాత్ర చాలా ముఖ్యమైందని పిల్లలకు రుచికరమైన పరిశుభ్రమైన భోజనాలను అందించి వారి అభివృద్ధికి పాటుపడాలని చెప్పడం జరిగింది. పిల్లలు పట్ల ప్రేమతో మసులుతూ వారికి ఆహార పదార్థాలు అందజేయాలని ఈ శిక్షణా కార్యక్రమంలో మరిన్ని మెలకువలు నేర్చుకొని విద్యార్థులకు మరింత నాణ్యమైన భోజనాన్ని అందించాలని చెప్పడం జరిగింది. డిబిసిడిఓ గుడికందుల జ్యోతి మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు సమయానికి వేడివేడి ఆహార పదార్థాలను అందిస్తూ వారి ఎదుగుదలకు పాటుపడాలని వంటలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని పరిశుభ్రమైన ఆహార పదార్థాలు పిల్లలకు అందించాలని చెప్పడం జరిగింది. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ విష్ణు వందన మాట్లాడుతూ హాస్టల్స్ నందు ఉండే పిల్లలతో హాస్టల్స్ సిబ్బంది మంచిగా మసులుకోవాలని వారికి ఏమైనా ఇబ్బందులు వస్తే పై అధికారుల ద్వారా చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ కు తెలియజేయాలని చెప్పడం జరిగింది. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కు సంబంధించి పలు సూచనలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా వంట నిపుణులతో కొన్ని రకాల వంటలు చేపించి ఏ విధంగా వండాలో అందరికీ చూపించడం జరిగింది. వంట నిపుణుల యొక్క సలహాలు సూచనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బి హాస్టల్ నందు హాజరైన వంట సిబ్బంది చేత మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబిసిడివో లు యం ఈదయ్య డి.నరసయ్య, ఇన్చార్జి ఏ ఎస్ డబ్ల్యూఓ లు కె.వెంకటేశ్వరరావు అబ్దుల్ రావుఫ్ వసతి గృహ సంక్షేమ అధికారులు కోటపాటి రుక్మారావు యన్.నాగేశ్వరరావు టీ.స్టాలిన్ ఆర్.రాజ్యలక్ష్మి నూర్జహాన్ బేగం అస్త్రపునిషా బేగం సైదులు మరియు ఎస్సీ బీసీ సంక్షేమ శాఖలలో పనిచేస్తున్న వంట మనుషులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడి ఎన్నిక

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి**



బీసీ సంక్షేమ సంఘం గరిడేపల్లి యువజన విభాగం అధ్యక్షుడిగా ఎల్బీనగర్ కు చెందిన తుంగతుర్తి జానకి రామాచారిని నియమిస్తున్నట్లు ఆ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. గురువారం నాడు గరిడేపల్లి లో జరిగిన బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువజన సమగ్ర యువజన విధానం ప్రకటించాలని, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని సత్వరమే పూర్తిచేసి, కొంత మేరకైనా నిరుద్యోగ సమస్యలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది బీసీ రుణాలకై దరఖాస్తు చేసుకునే ఉన్నారని వారందరికీ బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా ప్రభుత్వమే రుణాలు అందించి యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాగే ఎస్సీ, ఎస్ టి, బి సి, ఈ బి సి, మైనారిటీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే జీవో నెంబర్ 29 ని రద్దు చేయాలని జనాభా దామాషా ప్రకారం ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని, ఇంజనీరింగ్ పీజీ డిగ్రీ తదితర కాలేజీ కోసం బీసీ విద్యార్థులకు ఫీజులు మంజూరు చేయాలని ఈ స్కీము 2008వ సంవత్సరంలో పెట్టినట్టుగా యధాతథంగా అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం గరిడేపల్లి మండల అధ్యక్షుడు జానకి రామాచారి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య, తునికి పాటి మల్లాచారి, తునికి పాటి జగన్నాథ చారి పాల్గొన్నారు.

# ఖరీఫ్ ఆశలు ఆవిరి

## వరిని దెబ్బతీసిన ఈదురు గాలులు

## వరుస తుఫాన్ తో నీట మునిగిన పైర్లు

## కోత దశలో పంటకు నష్టం.. రైతాంగం కుదేలు

**సూర్యాపేట అక్షిత బ్యూరో**



ఆరుగాలం శ్రమించి ఎన్నో వ్యయ ప్రయసాలకోర్చి సాగు చేసిన వరి పంట కోత దశలో నేలమట్టమైంది. గంపెడంత ఆశతో ఉన్న రైతాంగాన్ని ప్రతికూల వాతావరణ పరిస్థితులు దెబ్బతీశాయి. గత 15 రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు చేతికంద వచ్చిన వరి పూర్తిగా రైతాంగం దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. సాగర్ ఆయకట్టులోని వేములపల్లి గ్రామంలో వందలాది ఎకరాల వరి పైరు నేలకు వాలి వ్యవసాయ క్షేత్రంలో నిలిచిన వరద నీటిలో పాచిపోతుంది. మరో వారం పది రోజుల్లో పంట చేతికి వచ్చే అవకాశం ఉండగా ఈ పరిస్థితి ఎదురుపడడంతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులతో దిగుబడులు సైతం తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు 40 వేల పైగా పెట్టుబడి పెట్టి సాగు చేసిన సన్నాలు చేతికొచ్చే పరిస్థితి లేకపోవడంతో అప్పుల ఊబిలో రైతాంగం తూర్పు పోయే ప్రమాదం ఏర్పడింది. ఇదిలా ఉంటే కౌరు రైతుల పరిస్థితి మరి అద్వానంగా తయారైంది వ్యవసాయ కార్మికులు కౌలుకు తీసుకున్న భూమిలో సాగుచేసిన వరి పూర్తిగా దెబ్బతీయడంతో ఎటు పాలు పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లింపు విషయంలో ఎలాంటి స్పష్టమైన ప్రకటన జారీ చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు మరోవైపు వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పర్యటన జరిపి పంట నష్టాన్ని అంచనా వేయడంలో విఫలమవుతున్న నేపథ్యంలో రైతులు అధికారుల రాక కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. అధికార ప్రజా ప్రతినిధులు సైతం పంట నష్టాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం వ్యవసాయ క్షేత్రాలు పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి ఆర్థికంగా ఆదుకునే ప్రయత్నం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# సిపిఎం నేలకొండపల్లి మండల నూతన కార్యదర్శిగా కెవి రామిరెడ్డి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**




సిపిఎం నేలకొండపల్లి మండల నూతన కార్యదర్శిగా కెవి రామిరెడ్డి ఎన్నికైనారు. నేలకొండపల్లి మండలం ముఠాపురం గ్రామంలో సిపిఎం పార్టీ నేలకొండపల్లి తొమ్మిదవ మండల మహాసభ చావా లెనిన్ నగర్ లో మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో చేసిన పనులు ప్రజా ఆందోళనలు సమీక్షించుకొని రాబోయే మూడు సంవత్సరాల కాలానికి 23 మందితో మండల కమిటీని మహాసభ లో ఎన్నుకున్నారు. గుడవర్తి నాగేశ్వరరావు రచ్చ నరసింహారావు బెల్లం లక్ష్మి బలుసు ప్రమీల కట్టెకోల వెంకటేశ్వర్లు ఎడ్ల తిరుపతిరావు రాసాల నవీన్ దేగల వెంకటేశ్వరరావు పెద్దిరాజు నరసయ్య కూరపాటి ప్రసాద్ మార్తి కొండలరావు రాసాల కనకయ్య శీలం అప్పారావు మందడపు మురళీకృష్ణ రామిరెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# మాలల మహా పాదయాత్ర ను జయప్రదం చేయండి

## జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చందా శ్రీకాంత్

**చేర్యాల అక్టోబర్ 24 అక్షిత ప్రతినిధి:**



జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేత్రుత్వంలో ఈ నెల 25 నుండి డిసెంబర్ 1 వరకు భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు మాలల మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు, సిద్దిపేట జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చందా శ్రీకాంత్ తెలిపారు. ఈ పాదయాత్ర లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి మాల సోదరీ, సోదరీమణులు లక్షలాదిమంది తరలివచ్చి ఈ పాదయాత్రలో పాల్గొని, హైదరాబా దులో జరిగే ముగింపు సభను విజయవంతం చేయాలనీ కోరారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఒడితల ప్రణవ్

**కమలాపూర్ అక్షిత ప్రతినిధి (అక్టోబర్ 24)**

కమలాపూర్ మండల పరిధిలోని వంగపల్లి గ్రామానికి చెందిన అంకిళ్ల కవిత ఆకస్మిక మరణం చెందారు.వారి కుటుంబ సభ్యులందరూ శ్లోకసముద్రంలో మునిగిపోయి ఉన్నారు, అంకిళ్ల కవిత గారి కుటుంబం కడు నిరుపేద కుటుంబానికి చెందినవారు వారి పరిస్థితి దీన పరిస్థితిలో ఉన్నందున వంగపెల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ దృష్టికి తీసుకుపోగా సామాన్య పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరపున సేవలందించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటానని ఆయన అన్నారు.అంకిళ్ల కవిత కుటుంబ



సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారికి ఆసరాగా దహన సంస్కరణ నిమిత్తం తన వంతు సాయంగా ఐదు వేల రూపాయలను మృతురాలి కుటుంబ సభ్యులకు వంగపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు చేత వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న బిజెపి

**-హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చితే ఊరుకోం**

**-రేవంత్ సర్కారుపై పెరుగుతున్న అసంతృప్తి తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక పేరుతో ఉద్యమాలు ఉధృతం**

**-ఎర్రజెండాలన్నీ ఏకం కావాలి**

**-సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తూ నియంతృత్వ పరిపాలన కొనసాగిస్తుందని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. గురువారం మండలంలోని మోటాపురం గ్రామంలో జరిగిన పార్టీ తొమ్మిదవ మండల మహాసభకు తమ్మినేని ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తొలుత గ్రామంలో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భారీ ప్రదర్శన చేశారు.మహాసభ సందర్భంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మోటాపురం గ్రామ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి తమ్మినేని నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు ఏలూరి రంగారావు ఆవిష్కరించారు. అనంతరం చావా లెనిన్ బాబు నగర్ లో రచ్చ నర్సింహారావు పగిడికత్తుల నాగేశ్వరరావు బెల్లం లక్ష్మి అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన సభలో తమ్మినేని మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం కులాల మధ్య మతాల మధ్య ఉద్రేకాలు సృష్టిస్తూ మతోన్మాద విధానాలను ఆలంబిస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుందన్నారు. హిందూ రాజ్యస్థాపన పేరుతో ప్రధాని మోడీ దేశ సంపదను అంబానీ ఆదాని వంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రజా సమస్యలను



విస్మరించారన్నారు. హిందూ రాజ్యమంటూ హిందువులను రెచ్చగొడుతూ మనుధర్మ శాస్త్రంతో రాచరికపు పాలనను తీసుకొచ్చేందుకు కుట్ర చేస్తుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఎత్తేసి మత రాజ్యాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. బిజెపి ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయకుండా మతం పేరుతో దుర్మార్గపు పాలను కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన పట్ల తీవ్ర అసంతృప్తి పెరుగుతుందన్నారు. హైడ్రా పేరుతో పేదలు కట్టుకున్న ఇండ్లను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా బలవంతంగా తొలగించడం సమంజసం కాదన్నారు. బలవంతపు ఇండ్ల తొలగింపుతో 15 వేల కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతులకు రుణమాఫీని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కేవలం 18 వేల కోట్ల రూపాయలు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకుందన్నారు. డబ్బుల కొరతను సాంకేతిక కారణాల పేరుతో రుణమాఫీ చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తుందన్నారు. రైతు భరోసా ఊసే లేదన్నారు. భవిష్యత్తులో పథకాన్ని ఎత్తేసే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. కమ్యూనిస్టు సిద్ధాంతం ప్రకారం మార్క్సిజం లెనినిజాన్ని అంగీకరించిన వాడే నిజమైన కమ్యూనిస్టు అన్నారు. సమాజంలో ఆదిపత్యం దోపిడీ పీడన ఉన్నంతకాలం కమ్యూనిస్టు సిద్ధాంతం సజీవంగా ఉంటుందన్నారు. ఓట్లు సీట్లు తగ్గిన పార్టీ కార్యకర్తలు నిరాశ పడొద్దన్నారు. ఏవైనా లోపాలు ఉంటే సరిదిద్దుకొని సరైన అంచనాలతో ముందుకు సాగాలన్నారు. అధికార పార్టీలు చేసే భ్రమలు వాగ్దానాలతో ప్రజలు బలపరిచిన సమయం వచ్చినప్పుడు కమ్యూనిస్టుల సారధ్యంలో సమస్యలపై నిలదీస్తున్నారన్నారు. కష్టాలు లేకుండా పోతే కమ్యూనిస్టుల అవసరం ఉండదన్నారు. కమ్యూనిస్టులు లేకుండా దేశానికి భవిష్యత్తు లేదన్నారు. బూర్జువా పార్టీలకు కమ్యూనిస్టులకు చాలా తేడా ఉందన్నారు. బూర్జువా పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు విద్యా, వైద్యం ఉద్యోగాలు వంటి వాటిలో పథకాలు పెట్టిన అవి పేదలకు దరిచేరవన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం ప్రకారం ధనికుడు పేదవాడికైనా ఏం కావాలంటే అది అందుబాటులో ఉంటేనే సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు.



ప్రపంచంలో ఏకైక పార్టీగా కమ్యూనిస్టు పార్టీ ఉందన్నారు.ఎర్రజెండా రాజ్యంలో స్వేచ్ఛ శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. బూర్జువా వ్యవస్థల్లో ఈ స్వేచ్ఛ ఉండదన్నారు. రాబోయే కాలంలో ఎర్రజెండా పార్టీలన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీలకు చెందిన 150 ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక పేరుతో ముందుకు సాగుతామన్నారు. ఇప్పటికి 15 పార్టీలలో ఆరు పార్టీలతో చర్చించినట్లు ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నైజాం పోరాట స్ఫూర్తితో ఉద్యమించనున్నట్లు ఆయన తెలిపారు. నేలకొండపల్లి మండలానికి ప్రత్యేకమైన ఉద్యమ చరిత్ర ఉందన్నారు. మండలంలో అనేకమంది పోరాట యోధులు నాటి నైజం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిపిన పోరులో వీరోచితంగా పోరాడి నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. అమరవీరుల స్ఫూర్తితో రానున్న కాలంలో పార్టీని అగ్ర భాగాన నిలిపేందుకు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, ఎర్రజెండా సత్తా ఏంటో మరోసారి చూపించాలని అన్నారు.ఈ మహాసభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ గుడవర్తి నాగేశ్వరరావు షేక్ బషీరుద్దీన్ బండి పద్మ చింతలచెరువు కోటేశ్వరరావు, కొమ్ము శ్రీను నేలకొండపల్లి కూసుమంచి మండల కార్యదర్శులు కేవీ రామిరెడ్డి ఎడవల్లి రమణారెడ్డి ఏటుకూరి రామారావు దుగ్గి వెంకటేశ్వర్లు భూక్య కృష్ణ రాసాల కనకయ్య కట్టెకోల వెంకటేశ్వర్లు మారుతి కొండలరావు దేగల వెంకటేశ్వరరావు మందడపు మురళీకృష్ణ ఎడ్ల తిరుపతిరావు శీలం అప్పారావు ఎరదేశి నరసింహారావు పెద్దిరాజు నరసయ్య దండా సూర్యనారాయణ రాసాల నవీన్ బలుసు ప్రమీల ఇంటూరి అశోక్ శాఖ కార్యదర్శి ఏలూరు రామారావు ఏలూరి వెంకటేశ్వర్లు ఇంటూరి రాధిక స్రవంతి మందుల లక్ష్మయ్య తాళ్లూరు శ్రీనివాసరావు గుగులోతు రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ సి డి ఎం ఏ ఆఫీస్ వద్ద మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చెయ్యాలని ధర్నాను విజయ వంతం చేయండి

**అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంలో అక్టోబర్ 25న చలో సి డి ఎం ఏ కార్యాలయం చలో హైదరాబాద్ కు వెళ్ళుటకు అనుమతి ఇవ్వాలని మున్సిపల్ ఆఫీస్ లో ఇన్వార్డ్ సెక్షన్ లో రాధా కి గురువారం వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు పెద్దగారి లక్ష్మయ్య. కప్పటి రాజు పాల్గొని ప్రసంగిస్తూ,రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో సుమారు 65,000 మంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ,ఎన్ఎంఆర్, డైలీ వైస్,



ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో పనిచేస్తున్నారని, ఈ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26,000 ఇవ్వాలని కోరారు.కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పని పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి అందరిని పర్మినెంట్ చెయ్యాలని,కార్మికులు మరణిస్తే దహన సంస్కారాలకు మట్టి ఖర్చులకు 30000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 25న చలో హైదరాబాద్ కార్యక్రమానికి మున్సిపల్ కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్మికులు జెగద్దీష్,ఎదుల్లా రవి,జంగయ్య, నర్సింహా, సాయిలు, రవీందర్, ఇంద్ర, భార్గవి, కల్లమ్మ, సుగుణమ్మ, శోభా, జయమ్మ, సుజాత, లావణ్య, సుజాత,అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నేలకొండపల్లి మండల నూతన కార్యదర్శిగా కెవి రామిరెడ్డి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సిపిఎం నేలకొండపల్లి మండల నూతన కార్యదర్శిగా కెవి రామిరెడ్డి ఎన్నికైనారు. నేలకొండపల్లి మండలం ముఠాపురం గ్రామంలో సిపిఎం పార్టీ నేలకొండపల్లి తొమ్మిదవ మండల మహాసభ చావా లెనిన్ నగర్ లో మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో చేసిన పనులు ప్రజా ఆందోళనలు సమీక్షించుకొని రాబోయే మూడు సంవత్సరాల కాలానికి 23 మందితో మండల కమిటీని మహాసభ లో ఎన్నుకున్నారు.గుడవర్తి నాగేశ్వరరావు రచ్చ నరసింహారావు బెల్లం లక్ష్మి బలుసు ప్రమీల కట్టెకోల వెంకటేశ్వర్లు ఎడ్ల తిరుపతిరావు రాసాల నవీన్ దేగల వెంకటేశ్వరరావు పెద్దిరాజు నరసయ్య కూరపాటి ప్రసాద్ మార్తి కొండలరావు రాసాల కనకయ్య శీలం అప్పారావు మందడపు మురళీకృష్ణ యరదేశి నర్సింహ్మా రావు గుగులోత్ వీరు ఇంటూరిఅశోక్ దండాసూర్యనారాయణ బొడ్డుమధు దుగ్గి నర్సింహరావు పగిడికత్తుల నాగేశ్వరరావు సభ్యులుగా ఉన్నారు.నూతన మండల కార్యదర్శి కెవి రామిరెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం...

## మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## జనగామ డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండలంలో, కట్కూర్, బండ నాగారం, లక్ష్మాపూర్, బోనకొల్లుర్, కేసిరెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లి బచ్చన్నపేట ,పోచన్నపేట, ఆలింపూర్ గ్రామాలలో పిఎసిఎస్, ఐకెపి కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకటాచారిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పాల్గొని మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం పండించిన నుండి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది తెలిపారు. గత పాలనలో వ్యవసాయం పనిముట్లపై, ఎరువులపై సబ్సిడీ ఎత్తేసిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సబ్సిడీలో రైతులకు అందించడం జరిగిందని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల కోసం ఉచిత కరెంటు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్ష పాతి అని మరోసారి నిరూపించుకుందని అన్నారు. గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరలను పంచి ,ఆ చీరలు ఒక్కటి కూడా ఉపయోగపడకుండా పోయాయని, మహిళలను అవమానపరిచారని అన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు పథకం పెట్టి ఈరోజు వారి చుట్టాలింటికి తల్లిదండ్రుల ఇంటికి, పిల్లల వద్దకు ఉచితంగా ప్రయాణం చేస్తూ ఆనందంగా ఉన్నారని అన్నారు. బావ బామ్మర్దులను ఎర్రగడ్డ ఆసుపత్రికి పంపించాలని జనగామ జిల్లా బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రిని కోరుతున్నట్టుగా తెలియజేశారు. రానున్న రోజుల్లో పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు . ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, సీఈఓ బాలస్వామి, ఏపిఎం నాగేశ్వరరావు, ఐకెపిసిసి కందుకూరి విజయలక్ష్మి, మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటివిద్యానాథ్ , అల్వాల ఎల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ బేజాడి సిద్ధులు, ఎండి మసూద్, బాలకిషన్ గౌడ్ , ఆముదాలమల్లారెడ్డి,మహాత్మ చారి, చెరుకూరి శ్రీనివాస్, జ్యోతి భాస్కర్, మట్టి బాలరాజు, మైపాల్ రెడ్డి, ఇప్ప శ్రీధర్ రెడ్డి, ఆకిరెడ్డి శ్రీధర్, తిరుపతి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, రాజేశం ,ఎద్దు హరీష్, శ్రీకాంత్, బోదాసు స్వామి, చింతల కర్ణాకర్, బొక్క రాజయ్య, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్, ధాన్యం కొనుగోలు కమిటీ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ ఆసుపత్రుల్లో సి సెక్షన్ లు తగ్గాలి...!

## వైద్యం అందించే ప్రతీ క్లినిక్ తప్పకుండ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి...!!

## ప్రతీ ట్రీట్మెంట్ కి సంబందించిన ధరల పట్టిక ను ప్రదర్శించాలి....

## రోగుల వివరాలు హెచ్ ఎం ఐ ఎస్ సైట్ లో అందుబాటులో ఉంచాలి....

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లా లోని ప్రయివేట్ హాస్పిటల్ లో చాలా ఎక్కువ శాతం సి సెక్షన్ ప్రసవాలు అవుతున్నాయని, హాస్పిటల్ యాజమాన్యం సాధారణ ప్రసవాలను ప్రోత్సాహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.సాధారణ ప్రసవాలు, రిజిస్ట్రేషన్, స్కానింగ్ మొదలగు అంశాల మీద జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్ యాజమాన్యం వారితో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అద్వర్యం లో గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వచ్చే నెల వరకు ప్రయివేటు హాస్పిటల్ లో సి - సెక్షన్ డెలివరీ లు తగ్గాలని..నార్మల్ డెలివరీలు అయ్యేలా డాక్టర్ లు చొరవ చూపాలన్నారు.సీ సెక్షన్ ఆపరేషన్ లు ఎన్ని అవుతున్నాయో అనే వివరాలను వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా అందించిన ఫార్మాట్ ప్రకారం ప్రతి నెల 5 వ తారీఖు వరకు వివరాలను ఇవ్వాలన్నారు.ఏ హాస్పిటల్ వారు అయితే తీరు మార్చుకోకుండా సాధారణ ప్రసవాలు కాకుండా సి సెక్షన్ లను చేస్తున్నారో ... వారి పై క్లినికల్ ఎష్టబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మెడికల్ ప్రాక్టీస్ చేసే ప్రతీ క్లినిక్ తప్పకుండ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.
రిజిస్ట్రీషేన్ ఇంకా అవ్వకుండా ప్రాక్టీస్ చేసుకునే హాస్పిటల్ యాజమాన్యం వచ్చే నవంబర్ 15 వరకు రిజిస్ట్రేషన్ ను తప్పకుండ చేసుకోవాలన్నారు.ఏ ట్రెట్మెంట్ ఆయిన...రిజిస్ట్రేషన్ అయిన హాస్పిటల్ ద్వారా మాత్రమే జరగాలన్నారు.మహిళల ఆరోగ్యం గురించి ఆలోచించకుండా సి సెక్షన్ లు చేసే హాస్పిటల్ ల మీద అలాగే రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేసే హాస్పిటల్ ల మీద స్పెషల్ టీమ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుందన్నారు.టీం ఇచ్చిన రిపోర్ట్ ను ఆధారం చేసుకోని ఆయా ప్రయివేట్ హాస్పిటల్ వారి మీద,ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేసే వారి పైన చర్యలు తప్పవన్నారు.ప్రతీ స్కానింగ్ సెంటర్ వారు ఫామ్ ఎఫ్ ను పూరించి హెచ్ఎంఐఎస్ కార్యలయంకి పంపాలని అలాగే రేడియోలజిస్ట్ మాత్రమే స్కానింగ్ చేయాలన్నారు.ప్రతీ ట్రీట్మెంట్ కి సంబందించిన ధరల పట్టిక ను , అలాగే హాస్పిటల్ రిజిస్ట్రేషన్ పత్రం అందరికి కనపడేలా ప్రతీ హాస్పిటల్ లో ప్రదర్శించాలన్నారు.జిల్లా లోని అన్ని ప్రయివేట్ హాస్పిటల్ లో వైద్యం తీసుకునే రోగుల వివరాలు హెచ్ఎంఐఎస్ వెబ్ సైట్ లో అందుబాటులో పెట్టాలన్నారు.ఈ సమావేశం లో డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవీందర్ గౌడ్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, వ్యాక్సినైజేషన్ ప్రొగ్రాం ఆఫీసర్ స్వర్ణ కుమారి, డిప్యుటీ డి ఎం హెచ్ ఓ సుధీర్, జిల్లా లోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్ లు పాల్గొన్నారు.




# అవినీతికి పాల్పడ్డ ఫార్మర్ సర్వీస్ కోపరేటివ్ సొసైటీ అల్లీపూర్ పాలకవర్గం

## గడిచిన 10 ఏండ్ల లో సుమారు కోటి రూపాయల ఫార్మర్ సర్వీస్ కోపరేటివ్ సొసైటీ అల్లీపూర్ నీ దోచుకున్న హరీష్ రావు అనుచరులు

## బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రైతుల సొమ్మును రికవరి చేయాలి

## హరీష్ రావు ఒత్తిడితో తుతు మంత్రంగా విచారణ చేసి చేతులు దులుపుకున్న అధికారులు

## -మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

చిన్నకోడూరు అక్టోబరు 24, అక్షిత న్యూస్ :
గడిచిన 10 ఏండ్ల పాలనలో హరీష్ రావు అనుచరులు భారాస నాయకులు ఫార్మర్ సర్వీస్ కోపరేటివ్ సొసైటీ అల్లీపూర్ లో సుమారు కోటి రూపాయల అవినీతి జరిగిందనీ చిన్నకోడూరు మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆరోపించారు, ఈ సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రం లో వున్నా అల్లీపూర్ సొసైటి ముందు ధర్నా నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ గత భారాస పాలన లో హరీష్ రావు అనుచరులు అల్లీపూర్ ఫార్మర్ సర్వీస్ కోపరేటివ్ సొసైటీ నీ గడిచిన 10ఏండ్ల లో గత చైర్మన్ పాలక వర్గం మరియు ఇప్పుడున్న చైర్మన్ సీఈఓ లు అవినీతికి పాల్పడ్డారని గతంలో కాంగ్రెస్ నాయకుల తొ కలిసి ధర్నా లు నిర్వహించి జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేస్తే, గతంలో అధికారం లో వున్నా భారాస నాయకుడు ప్రస్తుత స్థానిక ఎంఎల్ఏ మాజీ మంత్రి హరీష్ రావు, పూర్వం తన అధికార బలంతొ అధికారులను విచారణ చేయకుండా అడ్డుకొని ఇప్పుడు అధికారం కోల్పోయాక తమ అనుచరుల బాగోతం ఎక్కడ బయటపడుతుందో అనే ఉద్దేశ్యం తొ హరీష్ రావు హుటా హుటిన సంబంధిత అధికారులతో తుతు మంత్రంగా విచారణ చేపించి సుమారు కోటి రూపాయల అవినీతి జరిగితే కేవలం 13 లక్షల కు మాత్రమే రికవరీ నోటీసులు ఇప్పించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేసాడన్నారు గడిచిన 10 ఏండ్లు లో మాజీ చైర్మన్ అల్లీపూర్ లో వున్నా సొసైటీ గోదాం ను అంతగిరి ప్రాజెక్ట్ లో భాగంగా పనులు చేస్తున్నా మెగా కంపెనీ సబ్ కాంట్రాక్టర్ పి ఆర్ జి కంపెనీ కి కిరాయికి ఇచ్చి లక్షల రూపాయలు దండుకొని సొసైటీ లెక్కల్లో మాత్రం చూపించలేదన్నారు, ఇట్టి విషయం పై అదికారులు స్పందించి సొసైటీ యాక్ట్ 51ప్రకారం గడిచిన 10 ఏండ్ల కాలం లో జరిగిన అవినీతి పై క్షుణ్ణంగా విచారణ చేసి రైతుల సొమ్మును రికవరీ చేసి పాలక వర్గాన్ని రద్దుచేసి మాజీ చైర్మన్, ప్రస్తుత చైర్మన్, సీఈఓల పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటు క్రిమినల్ కేసులు నమోదుచేయాలనీ డిమాండ్ చేసారు, ఈ అవినీతి బాగోతోన్ని ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, మంత్రి దామోదర్ రాజానర్సింహా, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, దృష్టికి తీసుకెళ్లనున్నట్టు తెలియజేసారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ సెక్రటరీ కోరిమి రాజు, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పొన్నాల రాజేష్,మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు చాంద్ పాషా,ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్,యూత్ కాంగ్రెస్ చిన్నకోడూరు కాంటెస్టేడు అభ్యర్థి ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బర్ల స్వామి, ఆయా గ్రామాల శాఖ అధ్యక్షులు మందపల్లి సంపత్, నక్క రాజు, సంపత్,గొట్టపర్తి చందు,కాల్వ జగన్, గుడిమల్ల మల్లేశం, తాళ్లపల్లి రాజు, సీనియర్ నాయకులు నముండ్ల వినోద్,పుచ్చాకాయల వెంకటరెడ్డి, నారాయన్ రెడ్డి, నాయకులు గొర్రెవెల్లి మహేష్,మేడుపల్లి శ్రీకాంత్, గణేష్ పాల్గొన్నారు.



## మహా ధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

విద్యుత్ ఉద్యోగుల, ఆర్టిజన్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ డివిజన్అధ్యక్షులు అల్లె రమేష్, ప్రధాన కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డిలు డిమాండ్ చేశారు .గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల, ఆర్టిజన్ కార్మికులు దీర్ఘకాలిక సమస్యల సాధనకై ఈ నెల అక్టోబర్ 26న హైదరాబాద్ విద్యుత్ సౌధ లో నిర్వహించ తలపెట్టిన మహాధర్నా వాల్ పోస్టర్ నీ వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి సంస్థలో ఎన్నో ఏళ్లుగా ఆర్టిజన్ కార్మికులుగా పనిచేస్తున్నటువంటి కార్మికులను వెంటనే సంస్థలో విలీనం చేసుకొని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు .ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డివిజన్ ట్రెజరర్ మేకల సురేష్, జాయింట్ సెక్రెటరీ నోముల యాదయ్య, కణతాల సత్తిరెడ్డి, కునూరు మహేష్, మోటే యాదగిరి, వి.గోపాల్, ఎండి .చాంద్, శిరీష , విజయ, మీర్జా అర్షద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టు రైతులకు నైపుణ్యత శిక్షణ ప్రారంభం

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి.**

తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో పట్టు పురుగుల పెంపకం చేపడుతున్న, సెరికల్చర్ పై ఆసక్తి గల రైతులకు కేవీకే గడ్డిపల్లిలో మూడు రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని కేంద్రియ పట్టు పరిశోధనా కేంద్రం రీజినల్ రీసెర్చ్ సెంటర్ ములుగు ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నట్లు కేవీకే ఇంఛార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి నరేశ్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రంగారెడ్డి సూర్యాపేట జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఏ ముత్యాలు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం రైతులనుద్దేశించి మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంట సాగు చేయడానికి మల్బరీ ఎంతో అనుకూలంగా ఉంటుందని అధిక ఆదాయం పొందవచ్చునని అన్నారు. పట్టు ఉత్పత్తి మార్కెటింగ్ అంశాలపై జిల్లాలోని ఎంపిక చేసిన రైతులకు కేవీకే ద్వారా నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని పట్టు రైతులకు ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ద్వారా తగు సహకారం అందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ వినోద్ యాదవ్ మాట్లాడుతూ మన దేశంలో పట్టు 39 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉత్పత్తి అయితే డిమాండ్ మాత్రం 65 వేల టన్నులు ఉన్నదని అన్నారు. పట్టు పురుగుల సాగు చేసుకున్నట్లైతే రైతులు అధిక లాభాలు పొందవచ్చు నని అన్నారు. కేవీకే పట్టు పరిశ్రమ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ టీ మాధురి మాట్లాడుతూ పట్టు సాగులో చేపట్టవలసిన మెలకువల గురుంచి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాఎఎ ఉషా రాణి, డాఎఎ రాఘవేందర్ టెక్నికల్ ఆఫీసర్స్, కేవీకే శాస్త్రవేత్తలు డి ఆదర్శ్, నరేశ్ ల తో పాటు 30 మంది రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థులు

రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న జీ రోహిత తొమ్మిదవ తరగతి చదువుతున్న టి స్వాతి లు డబ్ల్యు డబ్ల్యు ఎఫ్ ఇండియా వారు నిర్వహించిన క్విజ్ పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ సముద్రాల సరిత తెలిపారు. వారు ఈనెల 26న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో పాల్గొంటారని ఆమె అన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిలు రోహిత స్వాతిలను ప్రిన్సిపల్ సరిత పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# తూ తూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ

**- మాజీ ఎమ్మెల్యేగా నా అభిప్రాయం చెప్పడానికి వెళ్తుంటే అక్రమంగా అరెస్ట్ చేశారు**

**- రామన్నపేటలో మీడియా సమావేశం**

**- మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



బుదవారం నాడు జరిగిన అదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు పై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ తూ తూ మంత్రంగా నిర్వహించారని రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండిపడ్డారు. స్థానిక ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా బయటి నుండి డీసీఎం లలో జనాలను తరలించారని,అట్టి వ్యక్తుల అభిప్రాయాలు సేకరించారని, వారికి డబ్బులు, బిర్యానీ ప్యాకెట్లు అందజేశారని అన్నారు. ఈ నియోజకవర్గానికి రెండు సార్లు ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహించిన నేను మాజీ ఎమ్మెల్యే హొదాలో అభిప్రాయ సేకరణలో పాల్గొనడానికి వస్తుంటే నన్ను అక్రమంగా అరెస్ట్ చేసి వేరే ప్రదేశాలకు తరలించడం దారుణమన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ కి అనుమతులు ఇస్తుంది కాంగ్రెస్ పార్టీ నే అని అన్నారు. భూములు కనిపించింది బిఆర్ఎస్ ప్రభుత్వం అయితే అప్పుడు రాణీ అదాని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. భూములు వ్యాపారం చేసింది ఎవరో ఇక్కడి ప్రజలకి తెలుసన్నారు. ఇక్కడ సిమెంట్ ఫ్యాక్టరీ పడకుండా నిలుపుదలకి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోనె సంచులలో డబ్బులు తీసుకుని ఇలాంటి కాలుష్య ప్రభావం చేసే కంపెనీలు మన ప్రాంతంలో పెడుతున్నారని అన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ ని ఇక్కడ లేకుండా చేస్తే ఇక్కడ అన్ని గ్రామాల్లో రాబోయే పంచాయితీ ఎన్నికలలో మేము పోటీ చేయకుండా ఏకగ్రీవంగా మీ అభ్యర్థులకే అవకాశం ఇస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రులు అందరూ కలసి ముఖ్యమంత్రి దగ్గరకి వెళ్లి అనుమతులు రద్దు చెప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచులు మర్రి జలంధర్ రెడ్డి, మెట్టు మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, దోమల సతీష్, గొరిగే నరసింహ, బాలగోని నరసింహ, ఎండి.అమీర్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు కన్నెబోయిన బలరాం, కూనూరు ముత్తయ్య, మిర్యాల మల్లేశం, లవణం రాము, బాలగోని శివ, రామిని లక్ష్మణ్, బొడ్డు అల్లయ్య, మామిళ్ల కుమార్, పోలగోని స్వామి, గర్దాస్ విక్రమ్, బుర్ర శ్రీశైలం, జాడ అమరేందర్ రెడ్డి, నల్ల సైదులు, ఎండి.ముసేబ్, చెరుకు ఉపేందర్, కల్లూరి నరేష్, బాసాని రాజు, గాదె శ్రీకాంత్, బర్ల సాయి, ఎండి.హరీష్, ఎండి అంజాత్, వర్కాల బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియ సమావేశానికి కాంగ్రెస్ నేతలు

**చేర్యాల అక్టోబర్ 24 అక్షిత ప్రతినిధి:**

హైదరాబాద్ లోని గాంధీభవన్ లో గురువారం జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సోషల్ మీడియా కమిటీ సమావేశానికి జనగామ నియోజకవర్గం నుంచి జనగామ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి, చేర్యాల మండల కన్వీనర్ అందే నాని బాబు, జనగామ కో –కో ఆర్డినేటర్ యాచారం పర్శరాములు, కొమురవెల్లి మండల కన్వీనర్ చింతల రమేష్, జనగామ మండల కన్వీనర్ రెడ్డ బో యిన మహేష్, మహమ్మద్ నవాజ్, భూమని బాలరాజు లు హాజర య్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా డిజిటల్ చైర్పర్సన్ సుప్రియ శ్రీనేట్, టీ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు మన్నే సతీష్ కుమార్ లు హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను తన సోషల్ మీడియా ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్లాలని, కష్టపడ్డ ప్రతి సోషల్ మీడియా కార్యకర్తకు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని తెలిపారు. అనంతరం గాంధీభవన్ కు వచ్చిన జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ని నియో జకవర్గ సోషల్ మీడియా నాయకులు మర్యాదపూ ర్వకంగా కలిశారు.

## భాదిత కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించిన ఈదులకంటి రవీందర్ రేడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సేల్ అధ్యక్షుడు మహమ్మద్ పాషా బ్రెయిన్ లో బ్లాడ్ క్లాట్ అయి సర్జరీ జరుగగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పాషా ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, వైద్య ఖర్చులకోసం వారి కుటుంబ సభ్యలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మైలారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రేడ్డి ఎల్లా రేడ్డి మండల ముఖ్య నాయకులు నర్సయ్య మండల ఏస్సీ సేల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

